ఆంధ్రపత్రికలో
ప్రతి ఆదివారము
ప్రచురించుచున్న
మహాభారతము
తప్పక చదువుచున్నారా ?

ఆంధ్రపత్రిక

301647

Regd. No. M 1118 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 50 : సంచిక 128

గురువారం 8-8-1963 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

రోజ్ దర్బార్
బత్తీలు
సువాసనకు ప్రసిద్ధిగాంచినవి
N.K. SUBBIAH SETTY & SONS
KOKILA BUILDING BANGALORE-2.

అమెరికాతో రేడియో ట్రాన్స్‌మిటర్ ఒప్పందం

మార్చేందుకు చర్చలు

పార్టీకార్యవర్గంలో ప్రధాని వివరణ

మంత్రివర్గం మామూలు పరిశీలన చేయకముందే ఒడంబడిక జరిగిన వైనం

దేశ తటస్థవిధానాన్ని భంగపరిచే అంశాలు వున్నట్లు ఒప్పుకోలు

న్యూఢిల్లీ, ఆగస్టు 7 :

శక్తివంతమైన రేడియో ప్రసారయంత్రం కొనుగోలు విషయంలో వాయిస్‌ఆఫ్ అమెరికాతో కుదుర్చుకొన్న ఒప్పందాన్ని 'మార్పించటానికి' ప్రభుత్వం నిశ్చయించిందని ప్రధానమంత్రి నెహ్రూ నేడు పార్లమెంటు కాంగ్రెస్ పక్ష కార్యవర్గ సమావేశంలో వెల్లడించారు. ఇప్పుడు ఈ విషయమై సంప్రతింపులు జరుగుతున్నవనికూడా చెప్పారు.

గంటా నలభై నిమిషాలసేపు జరిగిన కార్యవర్గ సమావేశానంతరం పార్టీ ప్రతినిధి ఒకరు పత్రికల వారికి, ప్రధానమంత్రి సమావేశంలో ఏమి చెప్పిందీ తెలియజేశారు. శ్రీ నెహ్రూ ఇంకా ఇట్లా అన్నారట : దురదృష్టకరమైన ఈ వ్యవహారం మామూలుగా జరగవలసిన రీతిగా జరగలేదు. మంత్రిమండలి ఆలోచించకుండానే జులై 9 న ఒప్పందంపై సంతకాలు జరిగాయి. ఆ తర్వాత ఈ విషయం పూర్తిగా ఆలోచించినప్పుడు, మన విదేశాంగ విధానానికి అనుగుణం కాని అంశాలు కొన్ని అందులో వున్నట్లు తేలింది.

అందుచేత, చిక్కులు కలగకుండా చూసే నిమిత్తం ఈ ఒప్పందాన్ని మార్పించటానికి కర్షయింపము అది ఆధారంగా ఇప్పుడుసంప్రతింపులు జరుగుతున్నాయి.

ప్రభుత్వం ఆవలంబించిన ఈ వైఖరిని కార్యవర్గం ఆమోదించినట్లు పార్టీ ప్రతినిధి పత్రికలవారికి తెల్పారు. శ్రీ నెహ్రూ సమ్మతితో తయారైనవగ్రహ్రాసకటనలనుంచి ఆయన పై అంశాలను చదవి వినిపించారు. ఇటీవల తీవ్రవాద ప్రతివాదాలకు గురి అయిన ఈ 'పేరం' పై కార్యవర్గ సమావేశంలో చర్చ ఏవిధంగా జరిగిందీ ఆయన తెలపలేదు. సమాచార, రేడియో శాఖలమంత్రి బెజవాడగోపాలరెడ్డి ఈ సమావేశానికి హాజరైనారు.

కార్యవర్గ సమావేశానంతరం పార్టీ ప్రతినిధి ఒకరు ప్రతికా లేఖరులతో ప్రసంగిస్తూ, సరిహద్దులకు అవతల చైనీయులు తమ స్థావరాలను పటిష్టం చేసుకున్నారని కూడా శ్రీ నెహ్రూ పేర్కొన్నట్లు చెప్పారు.

"మన సరిహద్దు ప్రాంతంమీద మరొకసారి దాడిచెయ్యాలని చైనీయులు ఆలోచిస్తూ ఉండవచ్చు"నని కూడా ప్రధానమంత్రి అన్నారట.

చర్చనీయాంశాల జాబితాలో సరిహద్దు వరిస్థితిని చేర్చినప్పటికీ, రక్షణమంత్రి కార్యాలయంలో వున్న కారణంగా కార్యవర్గం ఆ విషయం చర్చించలేదు అయితే శ్రీ నెహ్రూ తన ఆ విషయమై క్లుప్తంగా ప్రస్తావించారు.

వలలోపడిన చేపతో రోజున్నరపాటు పెనుగులాట

న్యూయార్క్, ఆగస్టు 6 : మైకెల్ డగ్లస్ అనే 15 ఏళ్ళ కుర్రవాడు గాలానికి చిక్కిన ఒక యూరు చేపను (సగటు బరు 300 పౌన్లు) పైకి లాగటానికి 34 గంటలసేపు పెనుగులాడడుకాని కృతార్థుడు కాలేకపోయాడు. ఫ్లారిడాలోని కోకా బీచిలో ఈ సంఘటన జరిగింది. ఎంతమంది సాయం చేసినప్పటికీ కుర్రవాడు వప్పుకోలేదు; చివరికి చేప బలంగా గాలాన్ని త్రెంచుకుని తప్పించుకుని పోయింది. వేలాదిమంది ఈ చిత్రాన్ని చూస్తూ విలబడ్డారు. (నాషెన్)

శరవేగంతో ప్రయాణం చేసే రెండు కొత్తకార్లు

న్యూయార్క్, ఆగస్టు 6: కారు ప్రయాణవేగంలో కొత్త రికార్డును సృష్టించే ప్రయత్నంగా బ్రిటన్‌లో అమెరికన్ జెట్ ఇంజన్లతో నడిచే రెండు కార్లను తయారుచేశారు. 1947లో జాన్‌కాబ్ గంటకు 394 మైళ్ళవేగంతో కారును నడిపించి రికార్డును స్థాపించారు. ఈ రెండు కార్లలో ఒకటైన 'విగ్‌ఫుట్ ఎక్స్‌ప్రెస్' ఇటీవల జరుపబడిన ప్రయోగ ప్రయాణాల్లో పాడయ్యింది. సెప్టెంబర్‌లోగా మళ్లా కొత్తరికార్డు స్థాపనకు ఈ కారుతో ప్రయత్నించేదుకరని అనుకుంటున్నారు.

మరో కారుపేరు 'స్పిరిట్‌ఆఫ్ అమెరికా'. వచ్చే రెండువారాల్లో ఈకారుతో పాత రికార్డును పడగొట్టటానికి ప్రయత్నం చేయనున్నారు.

ఈకారు లాస్‌ఏంజలెస్ నివాసి అయిన శ్రీ క్రేగ్ బ్రీడ్‌లవ్‌ది. వారే దానిని నడుపుతారు. కారులో జె-46 జెట్‌బాంబర్ ఇంజన్ అమర్చబడింది. క్రిందిటేడు ఈ కారుపై ప్రయోగం జరుపగా కారు గంటకు 300 మైళ్ళ వేగంతో ప్రయాణచేసింది. (నాషెన్)

ఆస్ట్రేలియాలోని న్యూసౌత్‌వేల్స్ రాష్ట్రం ముఖ్యమంత్రి శ్రీ హెచ్. జె. హెప్రాన్ వారి సతి భారత దేశంలో నాల్గు రోజుల పర్యటనకు వచ్చి ప్రధాని నెహ్రూను దర్శించారు.

అణ్వాస్త్ర నిషేధపు ఒప్పందంలో చేరేందుకు 90 దేశాల సంసిద్ధత

రష్యాతో నిర్యుద్ధసంధి సాధ్యపడదని హారిమన్ వివరణ

మాస్కో, ఆగస్టు 7 :

మొన్న మాస్కోలో సంతకాలు జరిగిన అణ్వాస్త్ర పాటవ పరీక్షానిషేధ పరిమిత ఒప్పందంలో చేరడానికి దాదాపు 90 దేశాలు తమ సంసిద్ధతను తెలియజేసినవని నిన్న నిక్కడి బ్రిటిష్, అమెరికన్ ప్రతినిధివర్గాలకు సన్నిహితులైనవారు వెల్లడించారు.

మూడుమూడుదేశాలు—కమ్యూనిస్టుచైనా, ఫ్రాన్సు, అల్బేనియాలు—ఒప్పందాన్ని త్రోసిపుచ్చినవని, లేదా తమ అభిప్రాయాన్ని ఇదమిద్దంగా వ్యక్తం చెయ్యలేదని ఈ వర్గాలు వెల్లడించినవి.

హారిమన్ వెల్లడి

వాషింగ్టన్, ఆగస్టు 7 : ఉత్తర అట్లాంటిక్ రక్షణవ్యవస్థ ("నాటో") రాజ్యాలు, కమ్యూనిస్టు వార్సా ఒడంబడిక రాజ్యాలు త్వరగా నిర్యుద్ధ ఒడంబడికపై సంతకాలు చెయ్యాలనే సోవియెట్ రష్యా అభిమతాన్ని పాశ్చాత్యరాజ్యాలు బహుశా పాటించకపోవచ్చునని అమెరికా విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీ ఆవెరెల్ హారిమన్ నిన్న వ్యక్తం చేశారు.

విదేశ పత్రికావిలేఖరులతో ఆయన జరిపిన గోష్ఠిని "వాయిస్ ఆఫ్ అమెరికా" ప్రసారంచేసింది.

"అసలు ఒప్పందమే బహుశా జరుగకపోవచ్చు. ఐరోపా విభజనను మేము గుర్తించదలచలేదు. ఐరోపా పునస్సమైక్యతకు పాటుపడటమే మా అభిమతం" అని ఆయన విశదపరిచారు.

నాంది: మాక్ వ్యాఖ్య

హెల్సింకి, ఆగస్టు 7 : మొన్న మాస్కోలో సంతకాలు జరిగిన త్రైరాజ్య అణ్వాయుధ పాటవ పరీక్షా పరిమిత ఒప్పందం, భవిష్యత్తులో పొసగగల సమాధానాలకు ఉత్తమ సూచనగా బ్రిటిష్ ప్రధాని శ్రీ హరాల్డ్ మాక్మిలన్ పేర్కొన్నారు.

ఫిన్లాండు అధ్యక్షుడు శ్రీ ఉల్హో కెక్కోనెన్ తన (మాక్మిలన్) గౌరవార్థం చేసిన విందులో శ్రీ మాక్మిలన్ మాట్లాడుతూ ఇప్పుడు సాధించిన విజయానుభవం ప్రాపంచిక రాజ్యాలు ముమ్ముందు జరుపగల చర్చలకు ప్రోత్సాహప్రదంగా లివ్వగలదనే ఆశాభావాన్ని వ్యక్తపరిచారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు :

"మొన్న మాస్కోలో ఒడంబడిక జరగడానికి మేము చాలా ఏళ్లుగా కృషిచేస్తూ ఉన్నాము. కొంత ముందుకు వెడితే మరి కొంత వెనక్కు తగ్గడం కూడా జరిగింది. అయినా ఇది ఒక మంచి పాఠం నేర్పినది. సందేశ మిచ్చినది. ఎప్పుడూ ఆశ వదులుకోవద్దు; మీ లక్ష్యం న్యాయమైనదీ, సవమైనదీ అని తలంచితే దానినే అంటిపెట్టుకొని ఉండి తుదివరకు కృషి కొనసాగించు అన్నదే ఈ చర్చలు యిచ్చిన సందేశం.

"మాస్కో ఒప్పందం ఒక పక్షం లొంగుబాటుకాని, మరో పక్షం దాసోహంకాని సూచించడంలేదు."

శ్రీ మాక్మిలన్ నిన్ననే యిక్కడకు వచ్చారు. అధికారహోదాలో ఫిన్లాండులో నాలుగురోజులపాటు పర్యటిస్తారు. శ్రీమతి డరోతీ మాక్మిలన్, కొందరు సంపాదకులు కూడా ఆయనవెంట వచ్చారు.

నెహ్రూ సందేశం

మాస్కో, ఆగస్టు 8 : అణ్వాయుధశక్తి పరీక్షా నిషేధ పరిమిత ఒప్పందంపై అగ్రరాజ్యత్రయం మొన్న సంతకాలు చెయ్యడాన్ని హర్షిస్తూ భారత ప్రధాని శ్రీ నెహ్రూ "టాస్" వార్తాసంస్థ ఢిల్లీ విలేఖరికి పంపిన సందేశాన్ని సోవియెట్ కమ్యూనిస్టు పార్టీ వార్తాపత్రిక "ప్రావ్దా" నిన్న ప్రముఖంగా ప్రచురించింది.

మాస్కో ఒప్పందం ప్రచ్ఛన్నయుద్ధ నిర్మూలనలో తొలి చర్యగా శ్రీ నెహ్రూ తన సందేశంలో పేర్కొన్నారు.

నిరాయుధీకరణకు ఇది చాలకపోయినప్పటికీ తొలిచర్యగా మటుకు గణనీయమైనదని శ్రీ నెహ్రూ విశదపరిచారు.

విదేశాంగమంత్రుల మంతనాలు

మాస్కో, ఆగస్టు 6 : అమెరికా, బ్రిటన్, సోవియెట్ రష్యాల విదేశాంగ మంత్రులు నేడిక్కడ గ్రీన్‌విచ్ కాలమానం ప్రకారం మధ్యాహ్నం 12—40 కు రెండుసారి సమావేశమైనారు.

డీన్ రస్క్ (అమెరికా), లార్డ్ హెూమ్ (బ్రిటన్) ఆండ్రీ గ్రోమికో (రష్యా) లు నేటి ఉదయం దాదాపు రెండు గంటల సేపు సంభాషణలు జరిపారు.

గత జులై 25 వ తేదీన పరిమిత ఒప్పందంపై సంతకాలు జరిగిన స్పిరిడోనొవ్కా ప్రాసాదంలోనే ఈ సమావేశం కూడా జరుగుతున్నది.

ఉదయం సమావేశం పిమ్మట విదేశాంగ మంత్రిత్రయం ఉత్సాహంగా కన్పించారని విదేశాంగశాఖ ప్రతినిధి అన్నారు.

ఉపయోగకరమైన చర్చలు జరిగాయని లార్డ్ హెూం వ్యాఖ్యానించారు.

రస్క్, హెూమ్‌లు సభానంతరం బైటకు వచ్చి, తమ తమ కార్లలో ఎక్కినప్పుడు అక్కడ చేరిన అనేకమంది ప్రజలు హర్షధ్వానాలు చేశారు.

సరిహద్దుల్లో చైనా యుద్ధసన్నాహాలు

పార్లమెంటు కాంగ్రెసుపార్టీ కార్యవర్గ సమావేశంలో ప్రధాని నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 7 :

చైనా సైనికదళాలు "మన సరిహద్దులకు అతి సమీపంలో ఉండటమేకాక, సప్లయ్ కేంద్రాలను, ఇతర స్థావరాలను ఏర్పాటు చేసుకున్నా"యని ప్రధాని శ్రీ నెహ్రూ పార్లమెంటు కాంగ్రెసు పార్టీ కార్యవర్గానికి ఈ వేళ చెప్పినట్లు తెలిసింది.

రామగుండం ధర్మల్ కేంద్రం

అంతర్జాతీయ సహాయ సంస్థ ఋణం మంజూరు

హైదరాబాద్, ఆగస్టు 6 : రామగుండం ధర్మల్ కేంద్ర పథకమునకు అమెరికా వారి అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ 84 లక్షల డాలర్ల ఋణం మంజూరు చేసినట్లు ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రకటించారు.

1963 మే 21 న వప్పందముపై సంతకాలు అయినట్లు, ఈ ఋణ మొత్తము రామగుండంలో 60 మెగావాట్ ధర్మల్ విద్యుత్ వుత్పాదనకు వినియోగించబడుతుందని ఆయన చెప్పారు. ఋణ మొత్తము ఉపయోగించిన తరువాత $9\frac{1}{2}$ సంవత్సరాల అనంతరము మొదలుకొని 61 అర్ధ సంవత్సరాల వాయిదాల మీద తీర్చవలసివుంది.

ఇరిగేషన్ సలహాదారు

హైదరాబాద్, ఆగస్టు 7 : శ్రీ యల్. పి. కిటుకృష్ణయ్యర్‌ను జులై 1 నుండి మరో ఐదునెలలపాటు కంట్రాక్టుమీద ఇరిగేషన్ సలహాదారుడుగా, కన్సల్టింగ్ ఇంజనీరుగా నియమించారు.

స్పెషల్ గ్రేడు ఎగ్జిక్యూటివు ఇంజనీరు శ్రీ పి. తిమ్మరాజును శ్రీ జి. సుబ్బారావు స్థానే విజయనాడ, స్పెషల్ డివిజన్‌కు నియమించారు.

శ్రీమతి హెప్రాన్ అస్వస్థత

ఆగ్రా, ఆగస్టు 6: న్యూసౌత్‌వేల్స్ ప్రధాని భార్య శ్రీమతి ఎల్. జె. హెప్రాన్ నేడు ఇక్కడకువచ్చిన కొన్నిగంటల అనంతరం ఉదర సంబంధమైన జబ్బుచేసి, కక్కులువచ్చి తీవ్రఅస్వస్థతకు లోనయ్యారు.

శ్రీ హెప్రాన్ భార్య సమేతంగా నాలుగు రోజులపాటు భారతదేశంలో పర్యటిస్తున్నారు.

చికిత్సకై లాహోర్ జైలునుంచి ముల్తాన్‌కు ఫాన్ ఖాన్ మార్పు

రావల్పిండి, ఆగస్టు 6: మనూరు రెండు సంవత్సరాలనుండి నిర్బంధంలో ఉన్న శ్రీ ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్‌ను నేడు లాహోరు సెంట్రల్ జైలునుండి ముల్తాన్‌కు మార్చారు. వారికవట సిస్టర్ ఆస్పత్రిలో వైద్య చికిత్స జరుపబడుతుంది.

లాహోరులో శ్రీ గఫార్‌ఖాన్‌కు సరియైన వైద్య చికిత్స అందటంలేదని వారి కుమారుడు శ్రీ అబ్దుల్ వాలీఖాన్‌తోసహా పెక్కుమంది కొన్ని నెలలుగా ఆందోళనచెందుతున్నారు: పెషావర్‌లో వారికిచెందిన వైద్యులచే చికిత్స చేయించుకోనివ్వటంలేదని కూడా వారు ప్రభుత్వంపై ఆరోపించారు.

శ్రీ గఫార్‌ఖాన్ వయస్సు 73 ఏళ్ళు. 1961 లో వారిని జైల్లో పెట్టారు. హైదరాబాదు జైల్లో ఉన్న తర్వాత క్రిందటేడు చివరలో వారిని లాహోరు సెంట్రల్ జైలుకు మార్చారు.

హైదరాబాద్ మేయర్ ఎన్నిక

హైదరాబాద్, ఆగస్టు 6: శ్రీమతి కుముదినీదేవి ఈ నెలాఖరుకు మేయరు పదవి నుండి విరమిస్తారు. కొత్త మేయరు, డిప్యూటీ మేయర్లను ఎన్నుకోవలసి వుంది. ఈసారివంతు హైదరాబాద్ ప్రాంత నివాసి శ్రీమతులు బదార్లీ గుప్తా, రాంరావు డోకే, కె. రంగనాథరావులు, ఎర్రం రంగనాయకులు మేయరు పదవికి అభ్యర్థులుగా వున్నారు.

బన్సీలాల్ తీర్పు అమలుకు జాదవ్ నిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు, ఆగస్టు 7 :

అఖిల భారత కాంగ్రెస్‌చే సభ్యత్వములో తీవ్ర అక్రమాలు పరిశీలనకు పంపబడిన శ్రీ బన్సీలాల్ ఇచ్చిన తీర్పు ప్రకారము ప్రదేశ్ కాంగ్రెస్ జాబితాలనుంచి లక్షయాభై వేల సభ్యత్వాన్ని తొలగించే మిగతా సభ్యత్వం పరిశీలించబడి జిల్లా ఎన్నికోద్యోగులకు అందజేయడమవుతుందని జిల్లా ఎన్నికోద్యోగులకు, కాంగ్రెస్ కార్యకర్తలకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల ప్రధాన ఉద్యోగి నిన్న స్పష్టం చేశారు.

ఆగస్టు 4 వ తేదీ లోపల జిల్లా సంఘాలు తమదగ్గిరవున్న సభ్యత్వ జాబితాలు లేకపోతే తీసుకోమని, ఆ మండలులో ఎన్నికలు జరుగవని ప్రదేశ్ ఎన్నికోద్యోగి ప్రేరణపై ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ జె. చొక్కారావు ఒక సర్క్యులరు జారీచేసినా జిల్లా సంఘాలు కొన్ని జాబితాలు అందజేసిన దాఖలాలు కనిపించడంలేదు. జాబితాలు అందకపోతే ఎన్నికలు జరగవని శ్రీ జాదవ్ స్పష్టంగా కాంగ్రెస్ కార్యకర్తలకు, ప్రదేశ్ కాంగ్రెస్‌కు పదేపదే హెచ్చరికచేస్తూనే వున్నారు. ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికోద్యోగి ముద్రవేసిన జాబితాలు తమకు ఇస్తేనే గాని తాము ఎన్నికలు నిర్వహింపజాలమని జిల్లా ఎన్నికోద్యోగులు బాహాటంగా ప్రకటిస్తున్నారు. నిన్నరాత్రి శ్రీ జాదవ్ బొంబాయి మీదుగా ఢిల్లీ అఖిలభారత కాంగ్రెస్ సమావేశాలకు హాజరుగావడానికి వెళ్లారు. ఆయన వెళ్లేముందు జాబితాలు మీకు ప్రదేశ్ కాంగ్రెస్‌చే అందజేయబడినవా అనగా ఇంకా అందజేయబడలేదన్నారు.

జాబితాలు అందకపోయినా అందుతాయనే విశ్వాసముతో శ్రీ జాదవ్‌జిల్లా ఎన్నికోద్యోగులతోను, ఆ యా జిల్లాలనుంచి వచ్చిన వివిధ వర్గాల ప్రముఖులతోను సామరస్యంతో సహకరించడానికి సర్వయత్నాలు చేశారు. అనంతపురం జిల్లా ఎన్నికోద్యోగి శ్రీ రామకిష్టన్ (సంబాబ్) నిన్న శ్రీ జాదవ్‌ను కలుసుకొని సమాలోచనలు చేశారు. జిల్లా కాంగ్రెసు వచ్చిన శ్రీ ఎ. చిదంబరరెడ్డి కామ్రేడ్ రామకిష్టన్‌ను కలుసుకున్నారు. సహకార ఎన్నికోద్యోగుల పేర్లను ప్రదేశ్ ఎన్నికోద్యోగికి పంపించిందని, దాని ప్రతిని శ్రీ రామకిష్టన్‌కు సమర్పించామని శ్రీ చిదంబరరెడ్డి అన్నారు. జిల్లా కాంగ్రెస్ కార్యవర్గము పంపిన పేర్లను, వానిపై వచ్చే ఫిర్యాదులను విచారించి ప్రధాన ఎన్నికోద్యోగితో సంప్రతించి త్వరలో చెప్తామని శ్రీ రామకిష్టన్ చెప్పారు. ఆయన అనంతపురం వెడతారు.

శ్రీరామకిష్టన్ తమ పూర్వాధికారులు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజును కలుసుకొని వారి యోగక్షేమం విచారిస్తామన్నారు. ఎన్నికల నిర్వహణ సందర్భమున శ్రీ రామకిష్టన్ నిన్న జాదవ్ దగ్గర పుత్రత్వులు స్వీకరించారు.

ఖమ్మం జిల్లాకు ఎన్నికోద్యోగిగా నియమించబడిన శ్రీ దేవ్‌రాజ్ యం. యల్. సి. (పంజాబ్) నిన్న ఢిల్లీనుంచి వచ్చారు. శ్రీ జాదవ్‌ను కలుసుకున్నారు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కేం సిద్దారెడ్డి వారిని కలుసుకున్నారు.

నిజామాబాద్ జిల్లాకు ఎన్నికోద్యోగిగా నియమించబడిన ఉద్యోగి 15 ప్రాంతాలు వస్తామని చెప్పినందున వారిస్థానే నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశానికి అగస్టు 8 వ తేదీన హాజరుగావడానికి రాజస్థాన్‌నుండి వచ్చిన శ్రీ ఓంకార్ లాల్‌ను నిజామాబాద్ పంపిస్తున్నారు.

నల్గొండ జిల్లా ఎన్నికోద్యోగి తన విధిని నిర్వహించలేదని, ఒక పర్యాయవారు మటుకు సహాయ ఎన్నికోద్యోగుల పేర్లను పంపారని వారిస్థానే మరొకరిని నియమించడము అవసరమని కొందరు నల్గొండజిల్లా కార్యకర్తలు శ్రీ జాదవ్‌కు విన్నవించారు.

సంగారెడ్డిజిల్లా కాంగ్రెస్ కార్యవర్గానికి హోదాలు అయిన శ్రీ టి. యస్. కౌసల్ ప్రధాన ఎన్నికోద్యోగి చూసి గుంటూరు జిల్లా వ్యవహారాలను వారికి ఎరుకపరచారు. సామరస్యముతో తాము వ్యవహారాలు నడుపుకోవాలని చూస్తే అధికారవర్గమునుంచి తాము ఆశించినంత సహకారము వ్యక్తముగా లేదని, అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సంజీవయ్య, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నడుపుబాటు చేసుకుంటేనే గాని తమ వ్యవహారాలు నడుపుబాటుగావని అధికారవర్గప్రతినిధులు తమకు తెలిపారని, గుంటూరుజిల్లాకు సంబంధించి అధికారవర్గాన కొందరు తమను అర్థికమంత్రిని, మరికొందరు పురశాఖశాఖ మంత్రిని చూడమని కోరారని, తాము రాజీకోసము ఎవరినైనా ఎక్కడైనా చూస్తామని అన్నామని, అధికారవర్గము ఇచ్చిన పేర్ల మంచిచెడ్డల సమాలోచనకు పిలిచినా వారు రాలేదని జిల్లా ఎన్నికోద్యోగి ప్రధాన ఎన్నికోద్యోగికి నివేదించి తాము ఆశించిన సహకారము రాలేదని తెలిపినట్లు తెలుస్తోంది.

ఆహారపదార్థాలను వృధాచేయకండి అవి కూడా యుద్ధానికి అస్త్రాలే

సైనికాధికారులకు పింఛన్ల హెచ్చింపు

శ్రీనగర్, ఆగస్టు 6: సాయుధబలాల పని చేసిన సైనికాధికారులకు (కమీషన్డు ఆఫీసర్లు) పింఛన్ల వేతనస్కేళ్ళను పెంచటానికి ప్రభుత్వం నిశ్చయించుకున్నదని రక్షణమంత్రి శ్రీ వై. బి. చవన్ నేడిచటవెల్లడిచేశారు.

పెంచిన స్కేళ్లు అక్టోబరు 1,1961 నుండి అమలులోకివస్తాయని వారు చెప్పారు. అప్పటినుండి ఎవరో విరమణ చేసినవారు లేక మరణించిన వారికి కూడా ఇవి వర్తిస్తాయి.

ఇటీవలి 34 మైళ్ళదూరంలో ఉన్న బారాములాలో జవాన్లను ఉద్దేశించి మాట్లాడుతూ వారు అధికారుల హోదాకు అంది రక్షణోద్యోగులకు ప్రభుత్వం క్రింద చేడు పింఛన్లను పెంచిందని తెల్పారు.

కొత్తరేట్ల ప్రకారం నెలకు రు 350 చొప్పున పింఛను లభించే కెప్టెన్‌కు రు 425లు లభిస్తాయి. నెలకు రు 750 బ్రిగేడియర్‌కు ఇప్పటి పింఛనుకు రు 25 లు ఎక్కువగా లభిస్తాయి.

శ్రీ చవన్ నిన్నఢిల్లీ నుండి ఇచటికి వచ్చారు. నేడు కాశ్మీరులోయలోని అగ్రస్థానాలలోని రక్షణ స్థావరాలను సందర్శించారు. 1947 లో కాశ్మీరు వ్యవహారంలో పాకిస్తానీయులతో పోరాడుతూ మరణించిన లెఫ్టినెంటు కర్నల్ డి. ఆర్. రాయ్, జేమేదార్ సింగ్, బ్రిగేడియర్ రాజేందర్‌సింగ్ స్మారక చిహ్నాలపై వారు పుష్ప గుచ్చాలను ఉంచారు.

జ్యోతి
అత్యుత్తమ మైనది...
జ్యోతి యూనివర్సల్ పంపు! ఏవిధంగానైనా పరిశోధించి చూడండి నిర్మాణనైపుణ్యంలో శ్రేష్ఠం-కార్యాచరణలో విశిష్టం మరియు విద్యుచ్ఛక్తి విద్లలో అమిత ఆదాయం!
సైజు: 1" x 1" నుండి 6" x 6" వరకు
కార్యాచరణ శక్తి : గంటకు 58,000 గ్యాలన్‌లు వరకు
210 అడుగుల ఎత్తువరకూ తోడగలదు.

Quality is our Creed
జ్యోతి లిమిటెడ్
బరోడా-3
JY-865-TL EVEREST
బ్రాంచి : 69-సి రాష్ట్రపతిరోడ్ కింగ్స్‌వే, సికింద్రాబాద్. (దక్కన్) ఫోన్ : 74605
తూర్పు ఆంధ్రప్రదేశములకు డిస్ట్రిబ్యూటర్లు : మెసర్స్ ఫోనిక్స్ సిండికేట్, కాన్వెంట్ వీధి, విజయవాడ-1. ఫోన్: 173. సెంట్రల్ మరియు ఉత్తర ఆంధ్ర ప్రదేశములకు డిస్ట్రిబ్యూటర్లు: మెసర్స్ ఇండియన్ కమర్షియల్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, జీన్‌వాలాబిల్డింగు, మహాత్మాగాంధీరోడ్, సికింద్రాబాదు. ఫోన్: 73774.

ప్రయాణీకులకు సౌకర్యాలు

దక్షిణ రైల్వే సంఘం నిఘా ర్సులు

మద్రాస్, ఆగస్టు 7: రైల్వే విజయవాడ డివిజన్‌లో అప్పికట్ల, చంద్రపాలెం, కంచికి, పెన్నాడ అగ్రహారం, స్టేషనుంకు నిమ్మకీపాలెం, తుమ్మపుడి, ఎలూరు, కొండ్రుపాడు స్టేషన్‌లోనూ, ఏలూరు స్టేషన్‌లోనూ దీపాలు, తాడేపల్లి స్టేషన్‌లో దీపాలు, పొడక్కలు, అనకాపల్లి, అన్నవరం, దుగ్గిరాల, గూడూరు, బంగారు ప్లాట్ ఫారములకు అచ్ఛాదనలు ఏర్పాటు చేయమన్నట్లు.

ఈనెల 3 వ తేదీన సీనియర్ డివిజనల్ మేనేజరు శ్రీ కోటేశ్వర్ జన్మదినము జరిగిన రైల్వే ఉద్యోగులు పాల్గొనడం సమావేశము ఇంకా ఈ క్రింది తీర్మానాలను చేశారు. గుంతకల్లు డివిజన్‌లో ఫుటలాట్టులో ఫిట్టర్ దీపాలు, బుగ్గానపల్లి, గుంటూరు, పార్కాపురం రోడ్ తదితర గుడులో లగ్గేజ్ పోర్టు భారాలు కలిగి. ఫుట్బాంపేట స్టేషనులో అచ్ఛాదనలు ఏర్పాటుచేయాలని సిఫార్సు చేశారు. ఫుట్బాంపేట, డోన్ గుడ్లు ప్లాట్‌ఫారములు ఏర్పాటు పెంచాలని, చంద్రగిరిలో మూడవ తరగతి విశ్రాంతి శాలను విస్తరించాలని చేయాలని కూడా నిర్ణయించారు.

తెలుగు రాష్ట్రం

బహుశా మద్రాసులోనే మొదటి క్రికెట్ టెస్ట్

రక్షణనిధికి బొంబాయిలో నాలుగు దేశాల పోటీ

బెంగుళూరు, ఆగస్టు 6: ఎమ్. సి. సి. (ఇంగ్లండు), భారత్ లమధ్య మొదటి టెస్ట్ క్రికెట్ పోటీ సంక్రాంతి నెలవులలో మద్రాసులో నేజరిగే అవకాశం కలదని ఎమ్. సి. సి. పర్యటన కార్యక్రమం వివరాలను నిర్ణయించుకొని ఇంగ్లండునుంచి తిరిగి వచ్చిన క్రికెట్ కంట్రోలు బోర్డు కార్యదర్శి శ్రీ ఎమ్. చిన్నస్వామి నేడిక్కడ వెల్లడించారు.

ఐదేసిరోజులవంతున ఐదు టెస్టుపోటీలు బొంబాయి, కాన్పూర్, ఢిల్లీ, కలకత్తా, మద్రాసులలో జరుగగలవనికూడా శ్రీ చిన్నస్వామి తెలియజేశారు.

అదేకాక మూడేసిరోజుల మ్యాచీలు ఐదు నిర్వహించబడగలవన్నారు. ఇవి ఎచ్చట ఎప్పుడు జరగవలెనన్నది ఆగస్టు 11వ తేదీన శ్రీనగర్‌లో సమావేశమయ్యే క్రికెట్‌బోర్డు కార్యవర్గం నిర్ణయించగలదన్నారు.

ఆ పోటీలన్నీ పూర్తి ఆయినమీదట జాతీయ రక్షణనిధి నమోయార్థం బొంబాయిలో జరిగే మూడురోజుల పోటీలో ఎమ్.సి.సి పాల్గొంటుందట. మరికొన్నిదేశాల, బహుశా ఆస్ట్రేలియా, వెస్ట్‌ఇండీస్ అటగాళ్లను కూడా ఆహ్వానించే ప్రతిపాదనకలదన్నారు. ఈ మ్యాచి వివరాలనుకూడా శ్రీ నగర్ సమావేశంలోనే నిర్ణయించగలరన్నారు.

భీమనపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

అనంతపురం, ఆగస్టు 6: భీమన పల్లిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, కీర్తిశేషులైన రాయదుర్గం తండ్రి శ్రీ సరంగు సత్తిరాజు జమీందారు పేర శ్రీయుతులు సరంగు దొరబాబు, వారి సోదరులు 2 ఎకరాల భూమిని, రు 10 లేలు నగదు ఉదారంగా యిచ్చారు. ఈ విరాళాన్ని నందాయతీ సమితి కృతజ్ఞతా పూర్వకంగా అంగీకరించింది. (స్వ. వి.)

* వర్గ ప్రకటనలు *

కావలెను

40 H. P. వారి బాంటల్ స్టేషనరీ క్రూడాయిలు యింజను: 1 కావలెను. ఇరుకు, మిగత వివరములకు: దొడ్ల నారాయణ రెడ్డి, గూడూరు, నెల్లూరు జిల్లాకు వ్రాయండి.

స్టాకిస్టులు కావలెను

స్థానికంగా "లిలీ" బిస్కట్లు, స్వీట్లు మిమ్ములకు స్టాకిస్టులు కావలెను. వివరములకు వ్రాయండి: ది ప్రేడ్ ప్రమోటింగ్ కార్పొరేషను, విజయవాడ-2.

ఏజెంట్లు కావలెను

శ్రేష్ఠమైన సరికొత్త నమూనాల 1964 క్యాలెండర్లకు అర్డర్లు బుక్ చేయుటకు ఇండియా అంతటా ఏజంట్లు కావలెను. వివరాలకు: Parksons. Industrial Estates. Lal Baug, Bombay-12. Phone: 41929. Grams: 'Parkprint'

మోటారు మాన్యుయల్

మెకానికల్ భాగము రు. 6, ఎలెక్ట్రికల్ భాగము రు. 6, స్టీమ్ ఇంజన్ డ్రైవింగ్ రు. 5, ఆయిల్ ఇంజన్ డ్రైవింగ్ రు. 5, మెకానిక్ గైడ్ రు. 5. అన్నియు తెలుగు పుస్తకములు. కోట యజ్ఞరామశర్మ, ఎం.ఇ., చింతగుంట పాలెం, బందరు పోస్టు. (కృష్ణాజిల్లా)

నోటీసు

ది ఎమ్మిగనూర్ స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్,

రిజిస్టర్డ్ ఆఫీసు: డోర్ నెం. 326/I ఎమ్మిగనూరు పి.ఓ., కర్నూలు జిల్లా.

ది ఎమ్మిగనూర్ స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్ వారి మొదటి వార్షిక సాధారణ సమావేశము కంపెనీ వారి రిజిస్టర్డ్ ఆఫీసు, ఎమ్మిగనూర్ పోస్టు, (కర్నూలు జిల్లా) వద్ద 1963 సెప్టెంబర్ 18 వ తేదీ బుధవారము సా॥ 3 గంటలకు (ఎస్.టి.) జరుగనున్నదని ఇందుమూలముగా ప్రకటన చేయబడినది. వివరములు నోటీసులో తెల్పబడియున్నది. పై వార్షిక సాధారణ సమావేశము సంబంధముగా యీ నోటీసును సభ్యులందరికి ప్రత్యేకముగా పంపబడును.

కంపెనీ సభ్యులయొక్క రిజిస్టర్ 1963 సెప్టెంబర్ 11 తేదీనుండి 1963 సెప్టెంబర్ 25 తేదీ వరకు (రెండు దినములు కలిపి) మూసి యుంచబడును.

బోర్డువారి ఉత్తర్వులతో
ఫార్ ది ఎమ్మిగనూర్ స్పిన్నింగ్ మిల్స్ లి॥
పెర్ ప్రా. ఎం. జి. ఏజెన్సీస్,
(సం) ఎం. రామన్న,
ఎమ్మిగనూరు 31-7-63 } మేనేజింగ్ పార్టనర్, మేనేజింగ్ ఏజెంట్స్.

గమనిక: సమావేశమునకు హాజరై ఓటు చేయు హక్కుగల ప్రతి సభ్యుడు ఒక ప్రాక్సీని పంపవచ్చును. సదరు ప్రాక్సీ కంపెనీ సభ్యుడుగా నుండ నక్కరలేదు.

గుంటూరు A సబు కోర్టులో

O. S. 60/63

వాదులు: 1. నిమ్మగడ్డ వెంకట సుబ్బయ్య, 2. మాలెళ్ళ తిరుపతిరాయుడు. For themselves and on behalf of general body of creditors of Guntupalli Papaiah.

ప్రతివాదులు: గుంటుపల్లి రామచంద్రయ్య, 2. మాకినేని తిరుపతిరాయుడు.

గుంటూరు రాయాకా, గొట్టిపాడు గ్రామ కాపురస్తుడు లేటు గుంటుపల్లి పాపయ్య తన॥ ఆస్తికి Administrator గా అపాయింటు చేయించుటకున్ను, బాకీదార్లకు పంచుటకున్ను ఈ దావా వారులు తెచ్చినందున యెవరికయినా ఆక్షేపణలున్న యెడల 14-8-63 వేది పై కోర్టువారి యెదుట 11 గంటలకు హాజరయి తెలుపుకోవలెను. జె. వై. నారాయణ, వాదుల తరపు అడ్వకేటు.

దక్షిణ రైల్వే

నోటిఫికేషన్

పొల్లుకొచాడు, రాయపురం, మద్రాసు బీచ్ గూడ్సు షెడ్డు యందు గూడ్సు బుకింగు మరియు డెలివరికి సంబంధించిన వ్యవహారము లన్నియు గమనించుటకున్ను, ప్రజలతో మిక్కిలి సన్నిహితముగా వ్యవహరించుటకున్నూ పొల్లు కొటార్సునద్ద ఒక గూడ్సు సూపరింటెండెంటు నియమింపబడియున్నారు. వాగ్దాని, జేబురేజి త్రోవుడునకు సంబంధించిన దరఖాస్తులను, ఓపెన్ డెలివరీ, అగ్రెస్‌మెంటు, బుకింగు. రీపేమెంటు వగైరాలకు సంబంధించిన దరఖాస్తులను వారికి అందచేయబడతాయి. 1-8-63 నుండి అమలుకు రాగల వ్యవహారము లన్నియు పీరికి పంపవలెను. వీరి ఆఫీసు పొల్లుకొటార్సులో యేర్పాటు చేయబడియున్నది.

మద్రాసు, 26-7-63 } డివిజనల్ సూపరింటెండెంటు, (మద్రాసు డివిజన్)

మైసూరు ఫారెస్ట్ డిపార్టుమెంట్-దక్షిణ కూర్గు డివిజన్, హున్సూర్

15 జూలై 1963 - టెండరు నోటీసు

ఇందుమూలన అందరికి తెలియజేయునది కేమనగా:— యీ క్రింద తెలిపిన డిపోలలో వారి తెలుగులగా తెలిపిన కలపదుంగలు, కరిమానులు వాటికి యెదురుగా తెలిపిన తేదీలలో డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు, దక్షిణ కూర్గు డివిజన్, హున్సూర్ లేక వారిచే నియమింపబడిన మరే యితర ఆఫీసరుగారిచే గాని, బహిరంగ వేలంలో విక్రయింపబడును.

డిపో పూరు స్థలము	వేలము తేదీ కాలము	అమ్మకమునకు లభించు పరిమాణం
కూర్గు టింబరు డిపో, హున్సూర్	1963 ఆగస్టు తేదీ 26 వ తేదీ సోమవారం	1. టేకు 40,000 ఘ॥ అ॥
	27 వ తేదీ మంగళవారం	2. బిటి 8,000 ,,
	28 వ తేదీ బుధవారము	3. హోన్నె 15,000 ,,
	వేలము ఉదయము 10 గంటలకు ప్రారంభము	4. మద్ది 30,000 ,,
		5. నంది 10,000 ,,
		6. వివిధ జాతులు 25,000 ,,
		7. సరిమానులు 8,000 ,,

గమనిక:- జిల్లాకాంటు లేకుండ బిటి అమ్మకములకు లభించును.

షరా:- 1. వలంతరాయములు అమ్మక లేక అక్షేపణ నుండును.

2. అమ్మకపు వివరములు జరగాలు, నిబంధనలు మా వారి మరియు వివరములుగల నోటిఫికేషను ఆఫీసు కార్యాలయాలు డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసరుగారి కూర్గు డివిజన్, హున్సూరు వారినుండి లభించు పనిచేయబడినవి, వేలంలో స్వయంగా గాని వకీలు లేక దళారుచే గాని పాల్గొనవచ్చు.

3. పొమ్ము చెల్లించువారి కలప గూడా పట్టి అమ్మబడును.

4. పొమ్ము చెల్లించువారు అమ్మకములకు పాల్గొనుటకు అనుమతింపబడరు.

5. మొదటి రకం యీ విలువ పెట్టుకు వస్తువులు తాము నివసించు ప్రాంతమునకు లేక తమకు అప్పగించు ప్రాంతమునకు చెందిన డివిజనల్/గ్రామ పంచాయితీ చైర్మెన్/తాలూకా బోర్డు ప్రెసిడెంటు/మునిసిపాలిటీ వారి చేత గుర్తింపు సర్టిఫికేటు పొంది, వేలము పాటలు జరుపు అధికారికి లేక వారిచే నియమింపబడిన అధికారికి దాఖలు చేయవలెను.

ఫిల్ కూర్గు డివిజన్, మైసూరు స్టేటు } (సం) డి. జి. వెస్లీ, డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు,

వేర్పాటు వ్యతిరేకత నిరోధించే బిల్లు

మద్రాస్ శాసనసభలో చర్చ

మద్రాస్, ఆగస్టు 6: మద్రాస్ శాసనసభలో నేడు రాజ్యాంగ (16 వ సవరణ) బిల్లును ధృవపరచే తీర్మానముపై చర్చ ప్రారంభమైంది.

రాజ్యాంగములోని లోపమును తొలగించి, దేశ సార్వభౌమత్వము, సమైక్యతను నిలబెట్టేందుకుగాను ఈ సవరణ అవసరమైనట్లు తీర్మానమును ప్రతిపాదిస్తూ సభానాయకుడు శ్రీ యం. భక్తవత్సలం చెప్పారు. జాతీయ సమైక్యతాసంఘం సిఫార్సు ననుసరించి జరిగిన ఈ సవరణను పార్లమెంటు ఆమోదించివుందని తెలియజేశారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ కల్యాణసుందరం తీర్మానమును బలపరిచారు.

శ్రీ జి. వెంకట్రామన్ (కాంగ్రెస్) వేర్పాటు వాదమును ప్రాథమిక పాక్కుగా గుర్తించకూడదని అన్నారు.

శ్రీయుతులు ఎ. ఎస్. దక్షిణామూర్తి, వి. శంకరన్, యం. ఎస్. సెల్వరాజన్ (కాంగ్రెస్) చర్చలో పాల్గొన్నారు.

సమావేశము అంతటితో మర్నాటి ఉదయానికి వాయిదా పడింది.

తూర్పు గోదావరిలో బన్సీలాల్ తీర్పు

హైదరాబాదు, ఆగస్టు 6:

కాంగ్రెస్ సభ్యత్వములోని అక్రమాలు గూర్చి పరిశీలించడానికి నియమించబడిన అఖిల భారత కాంగ్రెస్ ప్రతినిధి శ్రీ బన్సీలాల్ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పరిశీలన సంఘం నిర్ణయాన్ని సమర్థించి తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ సంఘం అధ్యక్షుని ఫిర్యాదును నిరాకరించారు.

332 మంది ప్రాథమిక సభ్యత్వాన్ని అంగీకరిస్తూ జూలై 20 వ తేదీన పి. సి. పి. పరిశీలకసంఘం చేసిన నిర్ణయాన్ని రద్దుచేయగోరుతూ తూర్పు గోదావరి జిల్లా కాంగ్రెస్ సంఘం అధ్యక్షుడు శ్రీ రుద్రరాజు రామలింగరాజు అప్పీలుచేశారని, హైదరాబాద్ రావలసిందిగా టెలిగ్రాం ఇచ్చినా వారు లేదనీ తమ తీర్పులో శ్రీ బన్సీలాల్ పేర్కొన్నట్లు తెలిసింది

"అయినా కేసును జాగ్రత్తగా పరిశీలించాను. పి. సి. సి. పరిశీలనసంఘం నిర్ణయం సరిగానేవుంది. అందువలన అప్పీలును త్రోసివేస్తున్నాను" అని వ్రాసినట్లు కూడా తెలుస్తోంది.

'టెలివిజన్' పుస్తకానికి కేంద్రప్రభుత్వ బహుమతి

విజయవాడ, ఆగస్టు 6: అక్షరాస్యులకు ఉపయోగపడే విధంగా టెలివిజన్ ప్రసార ప్రయోజనాలను గురించి వ్రాసిన పుస్తకానికి కేంద్రప్రభుత్వం శ్రీయండమూరి సత్యనారాయణరావు (ఆకాశవాణి విజయవాడ) గార్కి రు 2500 ల బహుమతిని ఇస్తూ నిశ్చయించింది.

గుడివాడ హైస్కూలులో 5 వ ఫారం ప్రారంభం

గుడివాడ, ఆగస్టు 6: ఇక్కడ టౌన్ హైస్కూలులో 5 వ ఫారంకు శ్రీ గుత్తా రామకృష్ణయ్య యిటీవల ప్రారంభోత్సవం చేశారు. స్కూలు కమిటీ కరస్పాండెంట్ శ్రీ ఎం. మోహనరావు, ప్రధానోపాధ్యాయుడు శ్రీ వి. సూర్యప్రకాశరావు, శ్రీ కోగంటి దుర్గా మల్లికార్జునరావు, శ్రీ ఎన్. వెంకటాచార్యులు పువన్యసించారు. (స్వ. వి.)

ఆంధ్ర వాణిజ్యమండలి పారిశ్రామికవాద

అంబత్తూరులో స్థలం: మంత్రి వెంకట్రామన్ హామీ: ఆడిటోరియంకు ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం

జనరల్ విల్‌ఫ్రెడ్ కిచ్చింగ్

మద్రాస్, ఆగస్టు 7: స్వతంత్రముగా పారిశ్రామికవాద ఏర్పాటు కుగాను అంబత్తూరుపారిశ్రామికవాదలో ఒక విభాగమును కేటాయించడమేగాక ప్రభుత్వము ఈ సందర్భమున ఆంధ్ర వాణిజ్య మండలికి సర్వవిధాలా సహకారం చేయగలదని పరిశ్రమలమంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్ హామీ ఇచ్చారు. పారిశ్రామికాభివృద్ధికి అందులో ప్రధానముగా మధ్యరకము లఘుపరిశ్రమల స్థాపనకు శ్రద్ధ వహించాలని వాణిజ్యమండలులకు విజ్ఞప్తి చేశారు.

ముఖ్యమంత్రి శ్రీ కామరాజచే ఆంధ్ర వాణిజ్యమండలి నూతన ఆడిటోరియం; కార్యాలయ భవనములకు ప్రారంభోత్సవము సందర్భమున మాట్లాడుతూ శ్రీ వెంకట్రామన్ ఇలా అన్నారు: "మద్రాసు రాష్ట్రసాంస్కృతిక ఆర్థిక, వ్యాపార రంగాలలో ఆంధ్ర వాణిజ్య మండలి ఒక అంతర్భాగము సమైక్యతా సూచికగా కూడా వుంటున్నది. ఈ శుభ సమయంలో 35 ఏళ్ల గత చరిత్రను సింహావలోకనము చేసుకొనుట సహజము. గడ్డించ తగిన విషయం కూడా. ఈ దేశములో శిశు మరణాలు మనుష్యులలోనేగాక సంస్థలకు కూడా ఎక్కువ 35 ఏళ్లు జయప్రదముగా, అందరికీ సంతృప్తి కరముగావనిచేయడము గొప్పవిశేషము. నూతన భవనములకు ముఖ్యమంత్రి ప్రారంభోత్సవము జరపడము సముచితముగా వుంది. ఈ రాష్ట్రమును పారిశ్రామికముగా, ఆర్థికంగా అభివృద్ధి చేయాలని కంకణము కట్టుకొని కృషిచేస్తున్న వ్యక్తి ఆయన వాణిజ్య మండలుల కర్తవ్యము చాలా గురుతరమైంది. ఈనాడు దేశంలో శాసనాలు నిబంధనలు అనేకముగా వుంటున్నాయి. క్రమాభివృద్ధికి శాసనాలు, నిబంధనలు వుండకతప్పదు. వాటిలో లోపాలు, వానివలన ఇబ్బందులు వుంటే సర్దుబాటు చేయడానికి ప్రభుత్వము సర్వదా సంసిద్ధముగా వుంది. చట్టములు, నిబంధనలు అమల్లోకి వచ్చేదాకా తొందరపడకుండా అని తయారు అయ్యేదశలోనే పరిశీలించి సూచనలు సలహాలు ఇవ్వవలసిన బాధ్యత వాణిజ్యమండలులపైన వుంది. అప్పుడు చాలా చిక్కులు తొలగిపోతాయి. సూచనలు, సలహాలు ఎక్కువమందికి అధికలాభము చేకూరేలాగా వుండాలి.

సభ్యులు ఇబ్బందులు గూర్చేగాక వాణిజ్య మండలులు పరిశ్రమల అభివృద్ధికికూడా పూనుకోవాలి. పరిశ్రమలు నాటంతటవి అవి ఏర్పడవు. ప్రోత్సాహం ప్రోద్బలం వుండాలి. అబాధ్యతను వాణిజ్య మండలులు వహించాలి.

అంతేగాక వాణిజ్య మండలులు పరిశ్రమలు, వాణిజ్యమునకు సంబంధించి సమగ్రమైనసమాచార కేంద్రాలుగా పనిచేయాలి. స్వతంత్రంగా పారిశ్రామిక వాదను స్థాపించదలచినందుకు ఆంధ్ర వాణిజ్యమండలిని అభినందిస్తున్నాను. అంబత్తూరు పారిశ్రామికవాదలో ఒక పెడను కేటాయించుటయే గాక ప్రభుత్వము ఈ సందర్భమున చేయవలసిన సహాయం అంతా చేయగలదని హామీ ఇస్తున్నాను."

ఈ వుత్సవము పురస్కరించుకొని మండలి ప్రచురించిన విశేష సంచికను పరిశ్రమలమంత్రి విడుదలచేసి, ఆడిటోరియం, కార్యాలయ భవనము నిర్మించి, పునర్నిర్మాణమునకు బాధ్యులైన కంట్రాక్టరు శ్రీ వి. ఎస్. కృష్ణమూర్తికి మండలి తరపున వెండిపళ్ళెము బహూకరించారు.

అంతకుపూర్వము ముఖ్యమంత్రి శ్రీ కామరాజు జ్యోతిని వెలిగించి ఆడిటోరియం, కార్యాలయ భవనములకు ప్రారంభోత్సవముజరిపారు.

మండలి అధ్యక్షుడు శ్రీ జయంతిలాల్ పి. సంఘ్రాజికా స్వాగతము చెబుతూ ఆంధ్ర వాణిజ్యమండలి రాజకీయాలతో సంబంధము లేకుండా సభ్యులను శ్రేయస్సును గమనిస్తూ ప్రభుత్వానికి ఆచరణ యోగ్యమైన సలహాలు ఇస్తున్నదని అన్నారు.

ముఖ్యమంత్రికి, పరిశ్రమలమంత్రికి, కంట్రాక్టర్లు వి. ఎస్. కృష్ణమూర్తి అండ్ కంపెనీ, ఓటిస్ ఎలివేటరు కంపెనీ సేతురాం త్యాగరాజన్ అండ్ కంపెనీ, శిల్పులు శ్రీ పి. ఎస్. గోవిందరావు, కె. అప్పన్నలకు మండలి అధ్యక్షుడు కృతజ్ఞతా తెలిపారు. ప్రత్యేక సంచికను ముద్రించిన హోం అండ్ కోకు భవననిర్మాణ ఉపసంఘానికి, మండలి కార్యదర్శి శ్రీ టి. ఎస్. సాంబశివం, ఇతర సిబ్బందికికూడా అధ్యక్షుడు కృతజ్ఞత తెలిపారు,

శ్రీ వి.జి.ఎస్.ని. ప్రసాద్ ఈ శుభసమయాన అందిన సందేశాలను చదివారు. మండలి ఉపాధ్యక్షులు శ్రీ పి. బ్రహ్మయ్య వందన సమర్పణచేశారు.

విశేష సంచికలో పూర్వపు అధ్యక్షులు గూర్చి, 35 సంవత్సరాలనుండి మండలి చేస్తున్న సేవ, మండలి చరిత్రలో ప్రధానమైన సంఘటనలు వివరించబడినాయి.

"దినదినాభివృద్ధి అవుతూవున్న ఆంధ్ర వాణిజ్యమండలి ప్రస్తుత భవనము 1944లో నిర్మింపబడింది. 1947 లో డాక్టరు రాజేంద్రప్రసాద్ ప్రారంభోత్సవము జరిపిన నూతనభవనములోకి మండలి మారింది. అప్పటి నుండి క్రమాభివృద్ధి అవుతూ నేటికి సభ్యుల అవసరాలకు తగినట్లుగా ఆడిటోరియం, కార్యాలయభవనము ఏర్పాటుచేయబడింది. ముఖ్యమంత్రి శ్రీ కామరాజు ప్రారంభోత్సవము జరిపిన ఆడిటోరియంలో 400 మంది కూర్చోవచ్చును. ఇదిగానే ఆంధ్ర వాణిజ్యమండలి, నారాయణదాస్ ఆంధ్ర వాణిజ్యమండలి గ్రంథాలయం ఏర్పాటుచేస్తారు.

రక్షణసైన్య అధినాయకుని ఉద్యోగ విరమణ

మద్రాసు, ఆగస్టు 5: శాల్వేషన్ ఆర్మీ బ్రిగేడియర్ సాల్మన్ ఇలా వ్రాస్తున్నారు.

ప్రపంచ రక్షణ సైన్యమునకు అధివాయకుడైన జనరల్ విల్‌ఫ్రెడ్ కిచ్చింగ్ నవంబరు 22 న, ఉద్యోగ విరమణ చేయనున్నట్లు తెలియజేశారు. వీరి వయస్సు రేపు ఆగస్టు 22 నాటికి 70 సంవత్సరాలు. ఈ పండర్భాన్ని పురస్కరించుకుని, చీఫ్-ఆఫ్ ది స్టాఫ్ కమిషనరు శ్రీ నిల్‌బర్గు రక్షణసైన్య ఎనిమిదవ జనరల్‌ను ఎన్నుకునే నిమిత్తం వున్నత సభవారి నాహ్వానించారు. వున్నతసభ లండను సమీపంలోని పన్‌బరీ కోర్టులో సెప్టెంబరు 19-న సమావేశమౌతుంది. సభ్యులు 49 మంది. ప్రపంచమందంతటగల రక్షణసైన్యఉద్యోగస్థులలో సైస్థాయి హోదాల నందుకున్నవారిందులో సభ్యులు. అనగా కమిషనర్లు, లెఫ్టినెంటు కమిషనర్లు, మరిన్ని రెండు సంవత్సరాలు రాష్ట్రీయ నాయకులుగా వుండిన కర్నల్లుకూడా అర్హులు. దీనినమనరించి, హిందూదేశమందున్న రాష్ట్రీయ నాయకులు: కమిషనరు శ్రీ జోసఫ్ దయా (ట్రావెన్కూరు) లెఫ్టినెంటు కమిషనరు హన్నా ం- (బొంబాయి) లెఫ్టినెంటు కమిషనరు పైచ్చర్ (కలకత్తా) కర్నల్ లాంగ్ (మద్రాస్) కూడా సభకు ఆహ్వానింపబడ్డారు. కర్నల్ లాంగ్ దంపతులు ఆగస్టు 14-వ ఇంగ్లాండుకు బయలు దేరుతున్నారు. ఉన్నతసభా కార్యకలాపాలు ముగించుకుని, స్వదేశంలో సెలవులు గడిపి 1964 ఏప్రిల్‌నాటికి లాంగ్ దంపతులు తిరిగి హిందూదేశం చేరుకుంటారు.

నాట్య ప్రదర్శనం

మద్రాసు, ఆగస్టు 6: కేసరీ విద్యానంద్ పాఠశాలల సహాయార్థం శ్రీమతి రాజమల్లేచన ఆగస్టు 11 ఆదివారం సాయంత్రం 6 గంటలకు త్యాగరాయనగర్‌లోని వాణీమహాలులో నాట్యప్రదర్శనం ఇస్తారు. టిక్కెట్లు కార్యదర్శి దివాన్‌బహదూర్ శ్రీ బండి శ్రీహరిరావు నాయుడుగారి (19 రామన్‌విధి) వద్ద లభ్యమవుతాయి.

బ్రహ్మోత్సవం

తిరుపతి, ఆగస్టు 7: శ్రీ వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవం సెప్టంబర్ 21 వ తేదీనుండి 29 వ తేదీ వరకు జరుగబడును.

పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వప్రోత్సాహం లేదు

గుంటూరుసభలో విమర్శ: విద్యుచ్ఛక్తి కొరతవల్ల పారిశ్రామికుల అవస్థ

(స్వకీయ విలేఖరి)

గుంటూరు, ఆగస్టు 6: ఆంధ్రప్రదేశ్ లో పారిశ్రామికాభివృద్ధికి తగినంత సహజ సంపద వున్నప్పటికీ, అందుకు ప్రభుత్వం సక్రమంగా ప్రోత్సహించడం లేదని, రాష్ట్రంలోని పరిశ్రమలకు తగినంతగా విద్యుత్ సప్లయ్ కావడం లేదని, పైగా విద్యుత్ రేట్లు పెంచడముపల్ల పరిశ్రమలు దెబ్బ తింటున్నవని శ్రీ చేబ్రోలు హనుమయ్య (ఎం. ఎల్. ఎ.), శ్రీ మద్దిసుదర్శనంగార్లు నిన్న ఇక్కడ చెప్పారు.

ప్రముఖ పారిశ్రామికవేత్త డా॥ ధర్మతేజ ఇక్కడికి వచ్చిన సందర్భంగా వారికి స్థానిక వ్యాపారస్తులు, స్నేహితులు ఘనస్వాగతం చెప్పారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశు పారిశ్రామికంగా అభివృద్ధివరచుటకు గట్టిగా నిర్ణయించుకున్నానని, ఇందుకుగాను ప్రతింటా ఒక కోటి రూపాయలు వినియోగించదలచానని, రామగుండం జలవిద్యుత్ ప్రాజెక్టు పనిచేయడం ప్రారంభించగానే దానిని రాష్ట్రప్రభుత్వానికి అప్పగిస్తామని, ఆదాయంనుండి దాని స్థానమయిన ఖర్చును రాష్ట్రప్రభుత్వము 15 సంవత్సరాలలో చెల్లించవచ్చునని డా॥ ధర్మతేజ అన్నారు. ధనికులుకూడ దేశశ్రేయస్సు పట్ల అనక్తి కలిగివున్నారని చూపేందుకే తాము 2 లక్షం కిలోవాట్ల విద్యుత్ ను ఉత్పత్తిచేసే ఈ రామగుండం జల విద్యుత్ ప్రాజెక్టును చేబట్టామని ఆయన అన్నారు.

గుంటూరులో పరిశ్రమలను ప్రారంభించవలసిందిగా డా॥ ధర్మతేజను శ్రీ చేబ్రోలు హనుమయ్య కోరారు. ఆంధ్రప్రదేశ్ అంతటా పరిశ్రమలను నెలకొల్పవలసిందని స్టేట్ బ్యాంకు డైరెక్టరు శ్రీ మద్ది సుదర్శనం డా॥ ధర్మతేజను సదస్సులో పరిచయంచేస్తూ విజ్ఞప్తిచేశారు. శ్రీ నార్ల వెంకటేశ్వరరావు, శ్రీ టి. జాలయ్య గార్లు కూడ మాట్లాడారు. దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యతను వహించాలని, ఇందుకు పెట్టుబడి ధనాన్ని సేకరించడం అవసరమని, ఏది ప్రభుత్వం చేయాలని ఏది ప్రభుత్వం చేయరాదనేది ఆలోచించకుండా, ప్రభుత్వ సహాయానికి ఎదురుచూడకుండా ప్రజలు తమపరిశ్రమలను తాము రూపొందించుకోవాలని డా॥ ధర్మతేజ అన్నారు.

ఛేంబర్ కార్యదర్శి శ్రీ పి. మృత్యుంజయరావ్ వందనసమర్పణ చేశారు. ఆ తరువాత డా॥ ధర్మతేజ బజాజ్ జ్యూట్ మిల్స్ డైరెక్టరు శ్రీ మురళీలాల్ భువాల్కాను కలుసుకొని ఆంధ్రలో జ్యూట్ పరిశ్రమను గూర్చి, జ్యూట్ పరుకుల ఎగుమతి స్థితిగతులను గూర్చి చర్చించారు. నేటి ఉదయం హైదరాబాద్‌కు వెళ్లారు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1-50; సా॥ 7; ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1-30; సా॥ 6; రా॥ 9.]

శుక్రవారం, ఆగస్టు 9

హైదరాబాద్-ఎ

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్: కార్యక్రమ వివరణ 6-45 భక్తిరంజని: రుక్మిణీకల్యాణతరంగాలు 6-55 నూతన ముక్తావళి. ఖురాన్-ఇ-షెరీఫ్ 7-15 ప్రముఖ్ తాంతా 7-20 గాంధీమార్గము 7-30 కమలా రాఘవన్ 7-45 షేక్ దావూద్: తబ్లా 8-15 దేశభక్తి పాటలు 8-30 వి. అంకయ్య 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-40 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడనుండి రిలే) 12-10 పాఠశాలలకు 12-30 కార్మికుల కార్యక్రమం (విజయవాడనుండి రిలే) 1-00 వనితావాణి (విజయవాడనుండి రిలే) 1-40 హిం. వా. 2-00 బి వలె 2-10 ఉ. వా. 2-20 బి వలె 2-30 ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-20 మరాఠీ శ్రోతలకు 7-15 గాంధీవర్ష్ 7-30 బి వలె 7-45 కర్నాటక సంగీత కచేరీ (మద్రాస్‌నుండి రిలే) 8-55 నేటి ముఖ్యాంశం 9-15 ఉ. వా. 9-30 న్యాయాధికారి నాటిక వల్లాది వెంకటకృష్ణశర్మ 9-45 సరస్వతీ రాణే: ఖయాల్ 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

హైదరాబాద్ (బి)

(89.42 మీటర్లు)

ఉ॥ 6-30 ఎ వలె 7-45 ప్రసార సమాప్తి.

(49.02 మీటర్లు)

8-00 ఎ వలె 9-00 ప్రసార సమాప్తి.

(42.02 మీటర్లు)

మ॥ 11-40 ఎ వలె 12-10 కమలా రఘువన్ 12-30 ఎ వలె 2-00 వాతావరణసూచన, 2-30 ప్రసార సమాప్తి.

(60.12 మీటర్లు)

సా॥ 6-00 ఎ వలె 6-20 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 జయభేరి రూపకం (మద్రాసునుండి రిలే) 7-45 సంగీత కచేరీ (మద్రాస్‌నుండి రిలే) 8-55 నేటి ముఖ్యాంశములు 9-15 భారతదేశం: చైనాభూతం 9-30 నాటిక (హైదరాబాద్‌నుండి రిలే) 9-45 డి. పాండు సంగరాజు 10-35 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి, జనగణమన.

మద్రాస్ (ఎ)

(416.7 మీటర్లు)

ఉ॥ 6-45 మంగళగానం 6-50 తుది స్పీడల్‌గల్ 7-00 గాంధీ అంజలి 7-10 నేటి కార్యక్రమ వివరణ వాతావరణ సూచన 7-15 త. వా. 7-30 తిరుచ్చివలె 8-00 మధురగీతం 8-15 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలలకు 1-00 హిందూస్థానీ సంగీతము భీమసేన్ జోషి 1-30 గానమంజరి 1-40 హిం వా. 1-50 వాతావరణసూచన గీతమంజరి 2-00 త. వా. 2-10 ఉన్నత పాఠశాలలకు 2-40 విరామసంగీతం 2-45 పాఠశాలలకు (తెలుగు) చర్చవ

పరిశ్రమలపై ప్రభుత్వం కంట్రోళ్లు

అభివృద్ధికి ప్రతిబంధకంగా ఉన్నట్లు సుబ్రహ్మణ్యం ప్రకటన

న్యూఢిల్లీ ఆగస్టు 6: పరిశ్రమలమీద ప్రభుత్వం పెడుతున్న అదుపులు, కంట్రోళ్లు పూర్వం బాగా పనిచేసినా, ఇప్పుడు మన అభివృద్ధికి ప్రతిబంధకంగా తయారయినాయని, అది అతిజటిలంగాను, చేంతాళ్లలాగాను వుండి, ఆర్థికమైన అభివృద్ధికి అడ్డం వస్తున్నాయని కేంద్ర భారీ పరిశ్రమలమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు ఇచ్చట ప్రైవేటు, ప్రభుత్వ పరిశ్రమల సమస్యపై గోష్ఠిని ప్రారంభిస్తూ అన్నారు.

ఆయన ఇంకా ఇట్లా అన్నారు: కంట్రోళ్లు వుండాలని నేను అనను. అవి వుండాలనే నా అభిప్రాయం. అయితే పరిశ్రమను సమర్థంగా నడిపించే సందర్భంలో ఇవి ఎక్కడన్నా అడ్డం వస్తుంటే, అక్కడ వాటిని జాగ్రత్తగా పరిశీలన చేయవలసి వున్నది విచిత్రం ఏమంటే, మనదేశంలో పరిశ్రమలను నడిపించేవారే, వాటిని నడిపించడం సంగతిలో కన్నా, కంట్రోళ్లను దాటడం ఎట్లాగోనన్న వంగతిలో ఎక్కువ కలవాళ్లని, శక్తి సామర్థ్యాలను ప్రదర్శించవలసి వస్తున్నది. మరి పరిశ్రమలలో ఏ దేశాలతో తుల్యతూగాలని మనం అనుకున్నామో, ఆ దేశాలలో పరిశ్రమలు నడిపేవారు ఎంతో స్వాతంత్ర్యంతో పని చేసుకో గల్గుతున్నారు. ఇరవైమూడేళ్ల మనం ఈ రకం కంట్రోళ్ల బిగువును కొంత సడలించుకోవలసివున్న అవసరం కన్పిస్తున్నది ఎన్నచెళ్ళవుట, ఇవి ఏవిధంగా పనిచేస్తున్నాయో, చూసుకొని వాటిని తగినవిధంగా సంస్కరించుకోవలసిన అవసరంకూడా కన్పిస్తున్నది."

ఈ గోష్ఠిని భారత వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వశాఖ ఏర్పాటుచేశారు. ఈ సమావేశానికి అధ్యక్షుడు శ్రీ భరత్‌రామ్, మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యంకు స్వాగతం చెప్పారు. ప్రైవేటు, ప్రభుత్వ పరిశ్రమల సమస్యలనుగూర్చి ఒకే వేదికపై చర్చకుకొనసాగడం ఇదే ప్రథమం అని ఆయన ఈ సందర్భంలో పేర్కొన్నారు.

శ్రీ భరత్‌రామ్ తమ ప్రసంగంలో ప్రైవేటు, పబ్లిక్ రంగాలు తగాదా అనవసరమని, ఎవరి పనిని వారు చేసుకుంటూపోవడం శ్రేయస్కరమని అన్నారు. ప్రభుత్వరంగంలోని పరిశ్రమలను గూడా వ్యాపారపరిధిలో నడుపుచూ, ఆ నడిపేవారికి కొంత స్వాతంత్ర్యం ఇస్తే అవిగూడా బాగానే నడుస్తాయి అని చెప్పారు.

ప్రభుత్వరంగం పరిశ్రమలు బాగా పనిచేయడానికి కొన్ని సూచనలు చేస్తూ, డైరెక్టర్లు స్థాయిలో అవి పనిచేస్తున్న పద్ధతిపై చర్చలు జరగడం అవసరమని, అంతేగాక సమర్థులైన పారిశ్రామికులకు డైరెక్టర్ల బోర్డులలోను, యాజమాన్య వర్గంలోను సంబంధం కల్పించాలనిగూడా శ్రీ భరత్‌రామ్ సూచించారు.

శ్రీ సుబ్రహ్మణ్యం తమ ప్రసంగంలో శ్రీ భరత్‌రామ్ సూచనను అభినందించారు. పరిశ్రమల అభివృద్ధి వ్యవహారంలో సిద్ధాంతాను పట్టుకొని ప్రోదేపడ్డతిలేదని, ప్రస్తుతం మనలోవున్న పద్ధతులలో లోపాలను తొలగించడం ఎట్లాగో ఆలోచించుకోవలసివున్నదని గూడా శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

ప్రభుత్వరంగంలోని పరిశ్రమలను గూర్చి మాట్లాడుతూ వాటిని నిర్వహించడానికి ఏర్పాటుచేయబడిన కార్పొరేషన్లపై ప్రభుత్వము కంట్రోళ్లను గురించి ఈమధ్య వున్నట్టి లక్షణం అరంభమైందని ఆయన అన్నారు.

శ్రీ సుబ్రహ్మణ్యం తమ ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు: "రెవాల్ట్ పోల్క్ స్టాండ్ (ఇనిప్పి మొన్నటిదాకా శ్రీ సి. సుబ్రమణ్యనివి) ఇ. ఎస్. ఐ. వంటి విదేశీ ప్రభుత్వసంస్థలు సమర్థతకు, ఉత్తమ నిర్వహణకు పెట్టనిదిగా పనిచేస్తున్నాయి. భారతదేశంలో హిందూస్థాన్ మెషీన్‌టూల్స్, హిందూస్థాన్ ఆంటీ – బయోటిక్స్, ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్, తిరువాన్‌కూర్ లిమిటెడ్, ఐ. సి. ఎఫ్. (పెరంబూర్) వంటి సంస్థలు ప్రభుత్వరంగం పరిశ్రమకే కాక, వాణిజ్యరంగం పరిశ్రమకు కూడా ప్రమాణాలు నిర్ణయిస్తున్నాయి

"భారతదేశం వంటి పేద దేశంలో "మనకున్న పాదనవంతత్వానికి క్రమబద్ధంగా వినియోగించుకోక తప్పదు." ప్రణాళిక రచన అంటే ఇదే. అయితే ప్రణాళిక ఆచరణ యోగ్యమైనదిగా ఉండాలికాని, అభివృద్ధికి అడ్డుతగిలేదిగా ఉండరాదు

"భారతదేశంలో కొన్నిరకాల అభివృద్ధి మూలంగా పరిశ్రమలు కొన్ని సమస్యలను ఎదుర్కోవలసి వస్తున్నమాట యథార్థమే. ఇవేకాక స్వేచ్ఛా సమాజంలో ఉత్పన్నమయ్యే మరికొన్ని సమస్యలకు కూడా ఎదురవుతున్నాయి. స్వేచ్ఛారహిత సమాజాలలో వీటి నివృత్తి క్షణాల్లోనే జరుగుతుంటుంది. ఆదేశాలు, నిర్ణయాలు పాటించిన అభివృద్ధి నిర్మాణాత్మక పద్ధతులకు పాల్పడకుండానే సాధించాలని భారతదేశం ప్రయత్నిస్తోంది. ఈ ప్రయత్నాన్ని యావత్తు ప్రపంచం అత్యంత శ్రద్ధానక్తులతో గమనిస్తోంది.

"అదృష్టవశాత్తు పరిశ్రమల నిర్వహణలో సందర్భించినంతవరకు "సమస్య" అనేది లేదు. సోషలిస్టు కూటమి రాజ్యాలు పాశ్చాత్య రాజ్యాలు ఒకరి దగ్గరను వి ఒకరు నేర్చుకుని, ఇటీవల అనుభవంనుంచి లబ్ధిపొందుతున్నాయి. పరిశ్రమల నిర్వహణలు రష్యాలోనూ, అమెరికాలోనూకూడా ఒకే విధంగా వ్యవహరిస్తున్నారని ఇటీవల రష్యాలో జరిగిన పరిశోధన యాత్రలో తేలింది.

"పరిశ్రమల నిర్వహణలో అధికారుల ఇష్టాదగు ప్రాధాన్యాన్నిగూర్చి, కంట్రోళ్లను గూర్చి రష్యాలో ఇప్పుడు కొనసాగుతున్నచర్చను బట్టి ఆధునిక పారిశ్రామిక సమాజాన్నిటిలోనూ జరుగుతున్న మార్పులన్నవి ఖచ్చితమే సూచ ప్రాయంగా తెలుస్తుంది. మనంకూడా ఆదేవిధంగా ఎలాంటి సంకోచాలు పెట్టుకోకుండా ఇన్నవలసినవి ఏమిటో, మార్పులు వైపు ఏమిటో గమనించాలి.

"ఇటీవల స్పెయిన్‌వెళ్లివచ్చిన నామిత్రుడు ఒకరు చెప్పిన విషయం మీకు చెబుతున్నాను. నాలుగు సంవత్సరాల క్రితం స్పెయిన్ పరిస్థితి ఇప్పుడు మనదేశం పరిస్థితి మాదిరిగానే ఉంది. అక్కడ విదేశీమారకం వినియోగంపైన దిగుమతులపైన కంట్రోళ్లు, పారిశ్రామిక లైసెన్సింగ్ విధానం మొదలైనవి అమలులో ఉండేవి. భారతదేశంలాగానే విదేశీద్రవ్యం పరిస్థితి క్లిష్టంగా ఉండటంచేతనే ఈ చర్యలను అక్కడ అమలు రిపారు. అయితే వీటి వల్ల స్పెయిన్ ఆర్థిక వ్యవస్థ స్తబ్ధత పాలైంది.

"ఈ దశలో స్పానిష్ ప్రభుత్వం సరికొత్త పంథా అనవలి చాలని నిర్ణయించుకుని, యంత్రి, పరికరాల విషయంలో మినహాయింపులు అన్నట్టిపైన కంట్రోళ్లు ఎత్తివేసింది. దీని ఫలితంగా పరిశ్రమలు "చక్కగా అభివృద్ధిచెంది ఆ దేశం విదేశీద్రవ్యం నిల్వల విపరీతంగా పెరిగాయి. ఈ నిల్వలయితే 1958 లో 6½ కోట్ల డాలర్లుమాత్రమే ఉండగా గత సంవత్సరం 100 కోట్ల డాలర్లకుపైగా ఉన్నాయి.

అన్నిసందర్భాలలోనూ స్పెయిన్‌నే సదర్శ ప్రాయంగా పెట్టుకోవాలని నేను అనడంగాని, ఆ దేశం ప్రదర్శించిన పాపాన్నిమాత్రం అదేర్శంగా పెట్టుకోవచ్చు."

ప్రభుత్వరంగం సంస్థలపై పార్లమెంటు నిర్వహిస్తున్న పాత్రను మంత్రి సమర్థించారు. "ఈ విషయంలో పార్లమెంటు హందాగాను, సంయమనంతోనూ వ్యవహరిస్తున్నదని చెప్పవలసి ఉంటుంది ఆ యా సంస్థల అధికారులుచేసిన నిర్ణయాల వివరాలను గూర్చిగాని, కొనుగోళ్లను గూర్చిగాని సభ్యులు ప్రశ్నలు అడుగలేదు, అశించిన ఫలితాలు సమకూరక పోయినప్పుడు మాత్రమే పార్లమెంటు వివరాలు కోరింది. ఎవరైనా సరే దైనందిన నిర్వహణ వ్యవహారాలలో జోక్యం కల్పించుకొనటం అనుచితం, ఈ సమస్యను యావత్తు పార్లమెంటు సరియైన దృక్పథంలో మాడగలదన్న విశ్వాసం నాకుఉన్నది" అని వారు అన్నారు.

పరిశ్రమలలో అధికారులుగా నియమించేందుకు తగినవారిని ఎన్నుకునే సమస్యను ప్రస్తావించి, వ్యాపారరంగంలో పనిచేస్తున్న కొంతమంది వ్యక్తులను సంప్రదించగా అనేక తడబాటులు తాము కోరామనీ, కాని వ్యాపారసంస్థలు అందుకు అంగీకరించలేదనీ శ్రీ సుబ్రహ్మణ్యం తెలియజేశారు. ఈ అనుభవం దృష్ట్యా ఉభయరంగాలు మేనేజర్లను పరస్పరం మార్చుకోవాలంటూ శ్రీ భరత్‌రామ్ చేసిన సూచన హర్షించతగ్గదిగా ఉన్నదన్నారు.

వంజాబులో దౌర్జన్యానికి గురి అయిన శాసన సభ్యుడు శ్రీ రాం ప్యారా. ఆగస్టు 3 న ఢిల్లీ లో ప్రధాని నెహ్రూను కలుసుకొనడానికి స్ట్రెచర్ మీద తీసుకువచ్చారు. ముఖ్యమంత్రి శ్రీ కైరాన్ మీద ఆరోపణలు చేసిన అనంతరం ఈయనమీద ఎవ్వరో చేసిన దౌర్జన్యాన్ని గురించి సమగ్ర విచారణను పంజాబులోని అన్ని పక్షాలవారు కోరుతున్నారు.

దక్షిణాఫ్రికాకు ఆయుధాలు కీలకసామగ్రి ఆపివేయాలి

భద్రతామండలికి ఘనా, మొరాకో, ఫిలిప్పైన్స్ తీర్మానం

ఐక్యరాజ్యసమితి, ఆగస్టు 6: దక్షిణాఫ్రికా సరుకులన్నిటిని బహిష్కరించాలని, ఆ దేశానికి ఆయుధాలు తదితర కీలకసామగ్రి సరఫరాపై ఆంక్ష విధించాలని అన్ని రాజ్యాలను ఆదేశించాల్సిందిగా కోరే ఒక తీర్మానాన్ని ఘనా, మొరాకో, ఫిలిప్పైన్స్‌లు నేడు భద్రతామండలిలో ప్రతిపాదించాయి.

జాతి వివక్షణ గురించి నేడు జరగనున్న చర్చ సాన సందర్భంలో ప్రతిపాదించబడిన ఈ తీర్మానంలో దక్షిణాఫ్రికా విధానాలను ఖండించాలని, జాతి వివక్షణ విధానాను విడనాడవలసిందిగా ఆదేశించాలని కూడా పేర్కొన్నారు. ఖైదీలను విడుదల చేయాలని, నిర్బంధాలు తొలగించాలనికూడా కోరారు. పరిస్థితిని గమనిస్తూ అక్టోబరు 30 లోగా నివేదించాల్సిందిగా కార్యదర్శి ఉ–థాంట్‌ను తీర్మానం ఆర్థించింది.

సైనికులతో కొరియాకు వెళ్తున్న విమానం

సియోల్, ఆగస్టు 6: కొరియాలోని అమెరికా యుద్ధవ్యవహారాల సంరక్షబృందానికి కేటాయించిన తేలిక విమాన మొకటి ఆదివారం నుండి కనబడటం లేదని నేడిచట సమితిసేనలకు ప్రతినిధి ఒకరు వెల్లడిచేశారు.

ఈ విమానం ఎల్–20 విమానం. ఇందులో 6 గురు ప్రయాణిస్తున్నారని వారంతా ఆచూకీ కనిపించకోయినట్లేనని వారు చెప్పారు.

తాయ్‌లాండ్ తిరస్కారం: భారత్ అంగీకారం

ఇది ఇట్లా ఉండగా, సీటో ఒడంబడిక ద్వారా అమెరికాతోను బంధంగల తాయ్‌లాండ్ శక్తివంతమైన వాయిస్ ఆఫ్ అమెరికా ప్రసారయంత్రాలన్నీ ఆదేశంలో నెలకొల్పటానికి తిరస్కరించిందనీ, ఆ తరువాతనే భారతదేశంతో వాయిస్ ఆఫ్ అమెరికా ఒప్పందం జరిగిందనీ 'బాల్టిమోర్ సన్' నేడు ప్రకటించింది.

భారతదేశంతో కుదరిన ఒప్పందం ఇంకా 'మృత కళేబరం' కాలేదనీ, అది అమలు జరిగేటట్లు చూడటానికి శ్రీ చెస్టర్ బౌల్స్ బహుశా ఢిల్లీ వస్తారనీ అన్నారు.

వాయిస్‌ఆఫ్‌అమెరికాతో ట్రాన్స్‌మిటర్‌కోసం బేరం

పార్లమెంట్ కాంగ్రెస్‌పార్టీ కార్యవర్గం సభ్యుల ఇష్టాగోష్ఠి

న్యూఢిల్లీ, ఆగస్టు 6

పార్లమెంటు కాంగ్రెస్‌పక్ష కార్యవర్గ సభ్యులు నేడు ఇష్టాగోష్ఠిగా, 'వాయిస్ ఆఫ్ అమెరికా'తో కుదుర్చుకున్న బేరాన్ని అంగీకరించటంలోనూ, లేదా తిరస్కరించడంలోనూ గల రాజకీయ సాధకబాధకాలను చర్చించినట్లు తెలిసింది.

వీరు ఏ నిర్ణయమూ చేయలేదనీ, రేపు ప్రధాని నెహ్రూ అధ్యక్షతను జరిగే కార్యవర్గ సమావేశంలో ఈ విషయం ఇంకా చర్చించబడుతుందనీ కూడా తెలిసింది.

ఈబేరం ఎట్లా కుదుర్చుకోబడింది సభ్యులకు తెలియజేసేందుకే ఈ ఇష్టాగోష్ఠి సమావేశం ఏర్పరచబడిందట. పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి సత్యనారాయణ సిన్హా ఇంట జరిగిన సమావేశంలో సమాచార రేడియో శాఖలమంత్రి బెజవాడ గోపాలరెడ్డి, శ్రీ సిన్హా ఒడంబడిక పూర్వవృత్తాంతాన్ని వివరించారట.

వాయిస్ ఆఫ్ అమెరికానుంచి శక్తివంతమైన ప్రసారయంత్రాలన్ని తీసుకొనే ప్రతిపాదన మొట్టమొదటిసారి ఈసంవత్సరం మార్చి 6 న సమాచారశాఖకు, చైనాప్రచారాన్ని ఎదుర్కొనడంలో సలహాలిచ్చేందుకు ఏర్పడిన పార్లమెంటు సభ్యుల సంఘానికి తెలియజేయబడింది. ఆ ప్రతిపాదన బాగున్నదనీ, విదేశీవ్యవహారాలశాఖ, అందుకు సంబంధించిన ఇతర శాఖలూ అందుకు ప్రయత్నించవచ్చునని ఆ సంఘం అభిప్రాయపడింది. ఏ సరఫరులపైన ఆ ప్రసారయంత్రం సరఫరా అయేదీ వాయిస్ ఆఫ్ అమెరికాతో అప్పటికి చర్చించబడలేదు. ఆ ప్రతిపాదనలోని రాజకీయసాధక బాధకాలను కూడా ఆ సంఘం పరిశీలించలేదు.

అటుతర్వాత, ఒప్పందం కుదుర్చుకోవటం జరిగేవరకూ, మళ్ళీ ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతున్న వైనంగానీ, సరఫరులుగానీ ఏ సంఘానికి తెల్పబడలేదు' అని మంత్రులిద్దరూ వివరించారట. ఆ సంఘానికి శ్రీ సిన్హాయే అధ్యక్షుడు.

అయితే ఒప్పందంకోసం పనిచేసిన వ్యక్తులు, రాజకీయసాధక బాధకాలను పూహించకపోయినా, 'సదుద్దేశం'తోనే వ్యవహరించారని మంత్రులు వివరించారట.

అటుపైన జరిగిన చర్చ ఫలితంగా, ప్రభుత్వం తన ప్రతిష్ఠకు భంగం కలిగించనటువంటి తన ప్రధాన ప్రయోజనాలను కాపాడేటటువంటి మార్గం అనుసరించాలనే అభిప్రాయం వ్యక్తమైనట్లు తెలిసింది.

శ్రీ సత్యనారాయణ శాస్త్రి, శ్రీ హెచ్. సి. మధుర్ ఈ విషయం రేపు కార్యవర్గ సమావేశంలో చర్చించాలని కోరారట. ఒప్పందాన్ని రద్దుచేయరాదనీ, కాని, మనదేశంలో నెలకొల్పే ప్రసారయంత్రంద్వారా మనకు స్నేహితులుగా వున్నదేశాలకు వ్యతిరేకమైన వార్తలూ, విమర్శలూ ప్రసారంచేయకుండా వుండేటట్లు వాయిస్ ఆఫ్ అమెరికాతో పెద్దమనిషి ఒప్పందంచేసుకోవటానికీ, లేదా ఆ విధంగా లిఖిత పూర్వకమైన హామీ పుచ్చుకోవటానికీ ప్రయత్నించాలనీ శ్రీ బి. కె. పి. సిన్హా ఒక లేఖద్వారా తెలియజేశారట.

బ్రహ్మాండమైన ప్రయత్నం జేస్తున్నప్పటికీ అది కొనసాగే అవకాశం నూటికి పదివంతులకు మించి లేదనీ వాషింగ్టన్‌లో అధికారులు అంటున్నట్లు కూడా అధికారిక వర్గాలు తెలిపాయి.

ఆ పరిస్థితుల్లోనే ప్రసారమయ్యే వాటిని ముందుగా పరిశీలించే హక్కు తనకు వుండేటట్లు ఒప్పందాన్ని మార్చవలసిందిగా భారతప్రభుత్వం కోరింది. వాషింగ్టన్ అధికారులు ఆయోచనను తిరస్కరించారు. అయితే, 'ప్రసారం' అయిపోయిన తర్వాత ఆ తతంగాలు 'స్క్రిప్టు'లను చూసి, ఆక్షేపణలు వుంటే తెలుపవచ్చునని వారు సూచించారు.

ఇటీవల చేసుకున్న సమష్టి వైమానిక విన్యాసాల ఒప్పందంలోకూడా ఈ ఒప్పందం భారత సార్వభౌమాధికారానికి ఎక్కువ భంగంకలిగిస్తున్నదన్న భావం దేశంలో కలగటానికి కారణమేమిటో అమెరికన్ అధికారులకు అంతుపట్టలేదు. అని ఆ పత్రిక వ్రాసింది.

కలకత్తా అగస్టు 6: పశ్చిమ బెంగాల్ నుండి రాజ్యసభకు ఎన్నికైన కాంగ్రెసు సభ్యుడు శ్రీ పన్నాలాల్ సరాఫ్‌గీ స్వల్ప అస్వస్థతానంతరం నేటి మధ్యాహ్నం ఎస్. ఎం. కె. ఎం. ఆస్పత్రిలో మరణించారు. వారి వయస్సు 42 సంవత్సరాలు.

రష్యాఆయుధ సామగ్రి

భూతలింగం బృందం చర్చలు జయప్రదం

న్యూఢిల్లీ, ఆగస్టు 6: రక్షణ సామగ్రి కొనుగోలు విషయమై తుదిఘట్టం చర్చలకు గాను భూతలింగం ప్రతినిధివర్గం ప్రాగ్‌నుంచి మాస్కోకు తిరిగి రానున్నది. ఇంతవరకు సోవియట్ ప్రభుత్వంతో సాగిన చర్చలు జయప్రదమైనవని భావిస్తున్నది. ఇక ఒకటో రెండో సమస్యలైన అంశాలు పరిష్కారం కావలి; ముఖ్యంగా రూపాయిలలో చెల్లింపుగురించి.

దేశంలోనే ఉత్పత్తి చేసేందుకు తగు యంత్రాలు, వాటి భాగాలుకోరుం మొదట్లో అర్థించిన విధంగా, కొన్ని ప్రత్యేకరకాల సామగ్రి కొనుగోలుకై ఈ ప్రతినిధివర్గం సంప్రదింపులు సాగిస్తున్నది.

కెనెడీ కోరిన విదేశీ సహాయం మొత్తం

వాషింగ్టన్, ఆగస్టు 6: అధ్యక్షులు శ్రీ కెనెడీ ఈ ఏడాది మొదట్లో అర్థించిన విదేశీ సహాయ వినియోగాన్ని ప్రతినిధులసభ విదేశ వ్యవహారాలసంఘం నేడు 23–7 వోట్లతో ఆమోదించింది. కెనెడీ కోరిన మొత్తం 410 కోట్ల డాలర్లకు కొంచెం తక్కువ. తుది కోటును ఈ బిల్లు ఇక ప్రతినిధులసభకు వెడుతుంది.

ప్రతినిధులసభ ఈ మొత్తాన్ని కోసివేయవచ్చునని పరిశీలకుల భావం. బడ్జెట్ లోటు పెరిగి, డాలరు పరిస్థితి చక్కుల నెదుర్కొంటున్న ఈ సమయంలో పొదుపు గురించి ఇక్కడ ప్రస్తుతం చాలా శ్రద్ధగా ఆలోచిస్తున్నారు. సరియైన విదేశీ సహాయంలో చాలా పెద్ద మొత్తాలనే ప్రతినిధులసభ కోసివేసింది. కమిటీ ఆమోదించిన 450 కోట్ల డాలర్లను 390 కోట్లకు తగ్గించింది.

కుష్ఠువుల డాక్టరుగారి రాక!

మా డాక్టరుగారగు వైద్యశ్రీ

గ్రంధే రఘురామ గుప్తగారు

ఈక్రింద వివరింపబడినప్రకారం పర్యటించెదరు

వాత్లేరు, బరంపురం, వరంగల్ (హనుమకొండ), హైదరాబాదు, ఆదవాని, బళ్లారి, అనంతపురం, బెంగుళూరు.

10-8-63 శనివారం ఉ॥ 8 గం. నుండి సా॥ 5 గం. వరకు
రోజా క్వార్టర్స్, అల్లిపురంజంక్షన్, వాత్లేరు

11-8-63 ఆదివారం పగలు 1 గం. నుండి సా॥ 5 గం. వరకు
జి. వి. వి. శెట్టిగారి సత్రం, రైల్వే స్టేషన్ వద్ద, బరంపురం

13-8-63 మంగళవారము ఉ॥ 9 గం. నుండి సా॥ 5 గం. వరకు
యూసిబ్ లాడ్జింగ్, (బస్ స్టాండులో) హనుమకొండ

14-8-63 బుధవారము పగలు 2 గం. నుండి
15-8-63 గురువారము పగలు 12 గం. వరకు
రూం నెం. 17, శంకర్‌షేర్ హోటల్, అఫ్‌జల్‌గంజ్, గౌలిగూడ చమన్ దగ్గర, హైదరాబాదు

17-8-63 శనివారము పగలు 12 గం. నుండి సా॥ 5 గం. వరకు
కేరళ కేఫ్ లాడ్జింగ్, ఆదవాని

18-8-63 ఆదివారము ఉ॥ 10 గం. నుండి సా॥ 5 గం. వరకు
రూం. నెం. 14, గార్డన్ హోటల్, ఆదవాని బస్ స్టాండు వద్ద, బళ్లారి-2

19-8-63 సోమవారము ఉ॥ 8 గం. నుండి సా॥ 5 గం. వరకు
శాంతినివాస్ రిఫ్రెషింగ్ రూమ్స్, అనంతపురం

21-8-63 బుధవారము ఉ॥ 8 గం. నుండి సా॥ 6 గం. వరకు
రూం నెం. 27, తాజ్ మహల్ హోటల్, గాంధినగర్, బెంగుళూరు-9. ఫోన్: 2422

బొల్లి, మేహమచ్చలు, మేహపొడలు, మేహగ్రంధులు, వక్షవాయువు, బోదలు, నపుంసకత్వము, పిచ్చి, మూర్ఛ, హిస్టీరియా, ఉబ్బసము, టి. బి., డయాబెటిస్ (చక్కెరవ్యాధి), సుఖవ్యాధులు, పరిణామశూలలు (కడుపు నొప్పులు), నన్నపాటి వారు లావగుటకు, సమస్త మొండి వ్యాధులకు సలహాలు, ఔషధములు ఇవ్వబడును. కేటలాగు కోరికపై ఉచితముగ పంపబడును.

సూచన:— డయాబెటిస్ (చక్కెరవ్యాధి) ఔషధము వెంటనే నష్టాయి చేయబడదు. ఔషధమునకై పూర్తిపైకము ముందుగా చెల్లించిన, వారిపేరు రిజిష్టరు చేసికొని, పరుస సంఖ్యలో ఔషధము పంపెదము.

డాక్టరుగారితో సంప్రతించుటకు రుసుము రూ 5/-

పాత రోగులకు సలహా ఉచితము.

గమనిక:— ఔషధములు తీసికొనగోరువారు, డాక్టరుగారికి పూర్తి పైకము చెల్లించి తీసికొనవచ్చును. ఔషధమునకు అర్థరిచ్చువారు, డాక్టరుగారికి కనీసము రు. 20లు అడ్వాన్సుగా చెల్లించిన, మిగత పైకమునకు ఔషధములు కంపెనీనుండి వి. పి. గ పంపబడును. ఇచ్చిన నుండులు ఏ పరిస్థితులలోను వాపస్ తీసికోబడవు. తీసికొన్న అడ్వాన్సులు వాపస్ యివ్వబడవు.

ఫోన్ నెం: 22.
టెలిగ్రామ్స్: 'లెప్సిన్' LEPSIN
మార్కాపురం (P. O.)
కర్నూలు జిల్లా. (A. P.)

ఇట్లు,
మేనేజరు,
అమరజ్యోతి ప్రొడక్ట్స్,
పి. బి. నెం.: 26.

టినోపాల్ యిచ్చే మెరుగు
మీ దుస్తులకు టినోపాల్ యిచ్చే మెరుగును పెట్టండి— కళ్లు మిరుమిట్లు కొలిపే అదనపు తెల్లదనం. ఒక్క టినోపాల్ మాత్రమే మీ తెల్లని దుస్తులను నిజంగా తళతళలాడేలా చేస్తుంది!

ఇంకా, టినోపాల్ ఎంతో పొదుపు కూడ!
టినోపాల్ యిచ్చే మెరుగును పెట్టుకొనుటకు మీకు కాలము లేక డబ్బు ఏమీ ఎక్కువ ఖర్చు కాదు. టీ చెంచాలో నాలుగోవంతు టినోపాల్ ఒక బాల్చీడు దుస్తులను తెల్లగా చేస్తుంది!

జాగరూకముంచుకోండి—
కొంచెము
టినోపాల్
తెల్లని దుస్తులను అన్నిటికన్న తెల్లగా చేయును

టినోపాల్ జె. ఆర్. గెయిగి, ఎస్. ఏ. బాల్, స్విట్జర్లాండ్ వారి రిజిస్టరు చేయబడిన ట్రేడు మార్కు.

తయారుచేయువారు:
సుహృద్ గెయిగి లిమిటెడ్ వారి వర్కిలోనా

పోర్ట్ రిప్రిజెంటేటివ్:
సుహృద్ గెయిగి ట్రేడింగ్ లిమిటెడ్ పోస్టు బాక్సు 965 బొంబాయి 1 బి.ఆర్.

TEL
SISTA'S-SQ-172

బొకారో ప్రాజెక్టుకు అమెరికాసహాయసమస్య

సందేహాలు తెలిపినవారి వద్ద సాక్ష్యసేకరణకు సంఘం ఏర్పాటు

వాషింగ్టన్, ఆగస్టు 7:

భారతదేశంలో ప్రభుత్వరంగంలో ఏర్పాటు చేయదలచిన బొకారో ఉక్కు కర్మాగారం గురించిన వివరాలు పరిశీలించేందుకు ప్రతినిధులసభ "ఖర్చుల ఉపసంఘం" 5 గురితో ఒక బృందాన్ని మొన్న నియమించింది. భారత్ ఈ కర్మాగారానికి 5120 లక్షల డాలర్ల పెట్టుబడిఋణం కోరిననంగతి తెలిసినదే.

రాజకీయ, ఆర్థిక, కారణాలు చూసి ఈ పథకానికి సహాయం నిరాకరించేట్లు చేసేందుకు తగు సాక్ష్యాధారాలు సేకరించే సమిత్తమే ఈ బృందాన్ని నియమించినట్లు వరిశీలకుల భావం.

శ్రీ కెనెడీ ఈ ప్రాజెక్టును ఆమోదించినా కాంగ్రెసులో చాలామంది భారత ప్రభుత్వపు ఒక కర్మాగారాన్ని ప్రయివేటు రంగానికి పోటీగా పెట్టడంవల్ల వ్యతిరేకత కనబడుతున్నారు

బొకారో గురించి చాలా సందేహాలు వెల్లడించివున్న ముగ్గురు ప్రవీణులను పొక్కులుగా ఈ బృందం పిలుస్తున్నది. ఎటాంప్రీ అను కూలంగా చెప్పేది ఒకేటకరు శ్రీ కెనెత్ బెల్ (బెయిల్; భారత్‌లో మాజీ రాయబారి. వచ్చే సోమవారంనుంచి వారిని విడం ప్రారంభిస్తారు.

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం

సంస్కృత ప్రవేశ పరీక్ష ఫలితాలు

తిరుపతి, ఆగస్టు 7: గత మేనెలలో విద్యాశాఖ తిరుపతిలో నిర్వహించిన సంస్కృత ప్రవేశపరీక్షలో 20 వ నంబరుగల అభ్యర్థి శ్రీ గాజుల నాగేశ్వర్ తతీయుడయ్యారు. శిరోమణి బ్రాంచి V (సాహిత్య), విద్వాన్ (తెలుగు) కోర్సులు చదువుకునేందుకు వీరు అర్హులు.

గంటల పంచాంగం

శ్రీ శోభకృన్నామ సం॥ శ్రావణ బహుళ తదియ

1963 సం॥ ఆగస్టు 8 గురువారం గు తదియ ప 10 14; పూ. ఫా. సా 7-59; వర్జ్యం తె. 4 59 ల ఉ. వరకి ఆగస్టు 9 శుక్రవారం కు చవితి ప. 9-7; పంచమి తె 5-43; ఉ. భా. సా. 6-30; శేషవర్జ్యం 6-29కు. వర్జ్యం తె. 5-43 ల.

ఆంధ్రపత్రిక

ఒరులేయవు మొనరించిన
పరతర దుష్క్రియలు తన మనంబునకును దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమధర్మపథములు కెల్లన్.
(మహాభారతము)

శ్రీ శోభకృన్నామ సం॥ శ్రావణ బహుళ తదియ గురువారం

చక్కెర ఉత్పత్తి

దేశంలో ఇప్పుడేర్పడ్డ సమస్యల కారణ దృష్ట్యా దక్షిణాది ప్రాంతంలో చక్కెర ఉత్పత్తిని అధికం చేయడానికి తీసుకోదగ్గ చర్యలు గురించి, కేంద్ర ఆహార వ్యవసాయశాఖ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ మొన్న ఆదివారం హైదరాబాద్‌లో ఆంధ్ర, మద్రాసు, మైసూరు ముఖ్యమంత్రులతో మద్రాసు వ్యవసాయమంత్రితో చర్చలు జరిపి వెళ్లారు. ఆ సందర్భంలోనే ఆయన, సాలీనామరో ఐదులక్షల టన్నుల చక్కెర ఉత్పత్తిచేసే నిమిత్తం కొత్త ఫ్యాక్టరీలకు లైసెన్సు లివ్వాలని కేంద్ర ప్రభుత్వం సంకల్పించినట్లు ప్రకటించారు. ప్రస్తుతం ఏటా 28 లక్షల టన్నుల చక్కెర ఉత్పత్తి అవుతోంది. అదనంగా ఉత్పత్తి చేయదలచిన ఐదు లక్షల టన్నులు కలుపుకొని ఏటా 33 లక్షల టన్నులవరకు ఉంటుంది. ఈ అధికోత్పత్తిని సాధించడానికి ఒక త్రిసూత్ర పథకాన్ని కేంద్రం తయారు చేసిందని, దాని ప్రకారం బెల్లం ఉత్పత్తిదారుకు బదులు పంచదార చెఱకు పండించే రైతుకు బాగా ప్రోత్సాహమివ్వడం, మామూలు సీజన్‌లోనేగాక ఇతర సీజన్లలో కూడా పనిచేసే ఫ్యాక్టరీలకు అదనపు ఖర్చులక్రింద పరిహారం చెల్లించడం, బెల్లం ఖండసారి ఉత్పత్తిని క్రమబద్ధం చేయడం జరుగుతుందని కేంద్ర ఆహార శాఖ కార్యదర్శి శ్రీ శంకర్ వెల్లడించారు.

గత పదేళ్ళుగా క్రమంగా అభివృద్ధి చెందుతూన్న చక్కెర పరిశ్రమలలో అడపాదడపా ప్రభుత్వం జోక్యం పెట్టకుండ ఉన్నట్లయితే, చక్కెర ఉత్పత్తి పెంచే విషయమై ఈనాడింత హడావిడిగా ఆలోచనలు జరపాల్సిన అవసరం ఉండేదేకాదు. 1952-56 మధ్య అంటే ప్రథమ పంచవర్ష ప్రణాళిక కాలంలో 40 కోట్లు వ్యయపరచి 13 లక్షల టన్నుల చక్కెర దిగుమతి చేసుకొన్న భారత దేశం 1961 నాటికి స్వయంపోషక మవడమే గాక, ఆ సంవత్సరం లో 13 కోట్ల ఆమదు సంపాదించి 16కోట్ల విలువచేసే చక్కెరను విదేశాలకు ఎగుమతి చేయగలిగింది. ప్రథమ ప్రణాళికాంతానికి 18 లక్షల టన్నులుగా ఉన్న చక్కెర ఉత్పత్తి ద్వితీయ ప్రణాళికా లక్ష్యాన్నేగాక, తృతీయ ప్రణాళిక ముసాయిదాలో పేర్కొన్న లక్ష్యాన్ని కూడా మించి 61 నాటికి 30 లక్షల టన్నుల వరకు పెరిగింది. ఇలా క్రమంగానే గాక, అతిత్వరగా కూడా పెరుగుతూ వచ్చిన చక్కెర ఉత్పత్తి తృతీయ ప్రణాళికలో ఏమాత్రం అభివృద్ధి కాకపోగా ఎందుకు విపరీతంగా పడిపోవాలి? పంపిణీ ఏర్పాట్లు సరిగా లేక, దానికితోడు ధర కూడా ప్రజలకు అందుబాటులో లేక, మార్కెట్లలో చక్కెర నిల్వలు పేరుకోగానే దేశంలో అవసరాలకు మించి ఎంతో ఎక్కువగా చక్కెర ఉత్పత్తి అవుతోందని కేంద్రం అభిప్రాయపడింది; 40 కోట్ల జనాభాకు 30 లక్షల టన్నుల చక్కెర ఎక్కువని కేంద్ర ప్రభుత్వం ఎలా అభిప్రాయపడిందో తెలియదు. కాగా తృతీయ ప్రణాళికలో చక్కెర ఉత్పత్తి లక్ష్యం 35 లక్షల టన్నులన్న సంగతి మరచి, పంచదార చెఱకు పండించే భూమి విస్తీర్ణాన్ని పరిమితం చేయాలని, చక్కెర ఉత్పత్తి 10% వరకూకుదించాలని నిర్ణయించింది. మరి ఈనాడు దేశంలో చక్కెర కొరతకు కారణం ఉత్పత్తి తగ్గిపోవడమేనని కేంద్రప్రభుత్వం చెబుతోందంటే, ఇది స్వయంకృతాపరాధంగాక ఏమిటి?

ఇప్పుడు చక్కెర ఉత్పత్తి పెంచడానికి తీసుకోదగ్గ చర్యలలో ఒకటిగా, కొత్త ఫ్యాక్టరీలకు లైసెన్సు లివ్వాలని నిర్ణయించడం బాగా చేశారు. ఏటా 5 లక్షల టన్నుల చొప్పున చక్కెర అదనంగా ఉత్పత్తి అయితే ఈ ప్రణాళికాంతానికి 45 లక్షల టన్నుల దాకా పెరుగుతుందన్నమాట. అంటే తృతీయ ప్రణాళికలో లక్ష్యంగా పెట్టుకొన్న 10 కోట్ల టన్నుల చెఱకుకన్నా ఎంతో ఎక్కువే గానుగ ఆడవలసి ఉంటుంది. ఇందుకు ప్రస్తుతం దేశంలో ఉన్న సుమారు 200 చక్కెర మిల్లులు గాక అదనంగా చాలా నెలకొల్పవలసి వస్తుంది. కనుక ఈ సందర్భంలో మరో 8 ఫ్యాక్టరీలను ఆంధ్రలో నెలకొల్పడానికి లైసెన్సు లివ్వాలని రాష్ట్ర ప్రభుత్వం పంపిన అభ్యర్థనను కేంద్రం ఆమోదించగలదనే ఆశిస్తున్నాం. పోతే చక్కెర ఉత్పత్తి పెంచడానికి ప్రభుత్వం సంకల్పించిన ఇతర చర్యలవల్ల ఎంత సత్ఫలితం కలుగుతుంది అన్నది అనుమానాస్పదం. బెల్లం పండించే రైతులకన్నా, చెరకు పండించే రైతులకు ఎక్కువ ప్రోత్సాహమిచ్చినట్లయితే, బెల్లంధర విపరీతంగా పెరగడమేగాక, ఆహారపంటలకు ఉపయోగిస్తున్న భూమికూడ చెరకుపంట క్రిందకు మారే అవకాశముంది. ఆరోగ్యానికి ఆహారపంటలకు బెల్లం తగలవచ్చు; ఉత్తరాదిన ఎక్కువగా ఉపయోగింపబడే ఖండసారిని పరిమితంచేస్తే, ఉత్తరోత్తరా అదికూడా ఒక సమస్యగా తయారుకావచ్చు. ఇంకన్నా బెల్లం, ఖండసారి పండించే భూముల విస్తీర్ణం జోలికిపోక పంచదార చెరకు పండించే భూమి విస్తీర్ణాన్ని కూడా పెంచనవసరం లేకుండా సాంద్ర వ్యవసాయం ద్వారా చెఱకు దిగుబడి ఎకరానికు చేసేందుకు ప్రయత్నించడం మేలు. చెఱకు దిగుబడి ఎకరానికు హవాయిలో 6830 పౌన్లు, జావాలో 6440 పౌన్లు, పెరూలో 5076 పౌన్లు, జపాన్‌లో 3657 పౌన్లు మారిషస్‌లో 3088 పౌన్లు ఉండగా మన దేశంలో సగటున 1444 పౌన్లు మాత్రమే ఉంటోంది. మేలిరకం ఎరువులు వేసి, నీటి పారుదల సౌకర్యాలు కలిగించి, అధిక దిగుబడి సాధించడానికి ఇప్పటికే అవకాశముకూడా ఉండడాన్ని, ఇలాంటి చర్యలవల్ల కలిగే హానికంటే తీర్మానాన్ని ఉపసంహరించుకోవడమే సరియైనదని శ్రీ ఎం. కె. నంబియార్ అన్నారు శ్రీ వి. పి. మీనన్ తీర్మానం చెబుతూ, ఈ రాజ్యాంగం సవరణ చేయకపోవడం అర్థిక, సాంఘిక మార్పులు వస్తాయని, ఆ మార్పులు, మరింత అభివృద్ధికితోడ తీర్చియనడంలో న. రేపం లేదని అన్నారు మాజీ మంత్రి, సీనియర్ అడ్వొకేట్ శ్రీ కె ఆర్. కరంత్ మాట్లాడుతూ, అమెరికాలో రెండు శతాబ్దాలలో రాజ్యాంగానికి 22 సవరణలు జరిగితే భారత్‌లో 13 పండ్లలో సవరణలు జరిగాయనీ, వీటి వల్ల వ్యక్తిగత హక్కులకు హాని కల్గినదని అన్నారు. ఈ రాజ్యాంగ సవరణ చర్యను ప్రభుత్వం మానుకొని, శ్రద్ధపెట్టవలసినదని కాంగ్రెసేతరులకు దృష్టి నికేంద్రీకరించాలన్నారు. స్వతంత్ర పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎన్. జి. రంగా, రాజ్యాంగ సవరణలోని ప్రభుత్వ ఉద్దేశ్యాన్ని తీవ్రంగావిమర్శించారు

వ్యక్తిగత ఆస్తులకు తీవ్రప్రమాదం
తెచ్చిపెట్టే రాజ్యాంగ సవరణబిల్లు

ప్రతిఘటనకు ఆదేశం: దక్షిణ రాష్ట్రాలసభ హెచ్చరిక:
ప్రాథమిక హక్కులు నశించినట్లేనని రాజాజీ విమర్శ

బి.గుటూరు, ఆగస్టు, 6:

రాజ్యాంగం ప్రసాదించిన వ్యక్తిస్వేచ్ఛను అణగద్రొక్కి, వ్యక్తుల ఆస్తులను నిరంకుశాధికారసమూదాయానికి గురిచేసే రాజ్యాంగం 17-వ సవరణబిల్లును ఉపసంహరించుకోవలసిందిగా కోరుతూ దక్షిణరాష్ట్రాలసమాఖ్యసభవారు నేడు ఏకగ్రీవంగా ఒక తీర్మానం ఆమోదించారు. ప్రజలు చట్టబద్ధమైన అన్ని పద్ధతులద్వారా దీనిని వ్యతిరేకించాల్సిందిగా అభ్యర్థించారు.

స్వతంత్రపార్టీ వ్యవస్థాపకులు శ్రీ మీనన్ సి. రాజగోపాలాచారి ఈ మహాసభలో ప్రసంగిస్తూ సవరణను పార్లమెంటు ఆమోదిస్తే, పౌరహక్కులకు సంబంధించినఅధ్యాయంపూర్తిగా తొలగించబడినట్లే భావించవచ్చని హెచ్చరించారు.

అఖిలభారత సమాజవాదులు సమాజ్వాదీ పార్టీ నాయకులు ఎస్. ఎం. జోషీ, ఎన్. జి. రంగా, కె. ఆర్. కరంత్, ఎం. కె. నంబియారు ప్రభృతులు ప్రసంగించారు శ్రీ కరంత్ అధ్యక్షత వహించారు.

ఈ బిల్లును వోటర్లు ఆమోదించివుండలేదనీ, అసలు ప్రజాభిప్రాయానికి కూడా నివేదించలేదని, పైగా రక్షణకృషికి అత్యవసరస్థితికి చాలా సమీపించవచ్చునని తీర్మానం హెచ్చరించింది.

శ్రీ ఎస్. జి. రంగా మాట్లాడుతూ ప్రజలు రక్షణగా వుంటారనీ, ప్రభుత్వం ప్రజల ప్రాథమికహక్కులను భంగంచేసివేస్తుందనీ, చెప్పారు. ప్రజలు సంఘటితులై ఈ అక్రమాన్ని ఎదిరించాలనీ, వచ్చే ఎన్నికలలో కాంగ్రెసుకు వ్యతిరేకంగా వోట్లు అభిప్రాయపడకుండా చూడాలని కోరారు. అధ్యక్షతవహించిన శ్రీ కరంత్ ప్రసంగిస్తూ అత్యవసర స్థితిలో 17 వ సవరణంటే వివాదాస్పద శాసనాలకు చోటుఇవ్వని ప్రభుత్వానికి విస్తృతిచేశారు. ప్రస్తుతం అత్యవసర పరిస్థితిని పక్షంలో ఈ రాజ్యాంగసవరణ బిల్లు, బంగారం కంట్రోలు వంటి వాటిగురించి ప్రజలు తీర్పుకై తలగి ఎన్నికలు జరిపించాల్సిందిగా కోరారు.

శ్రీ ఎం. కె. నంబియారు తమ పోరాటంలో సమ్యాలో ఈ బిల్లే గనుక ఆమోదిస్తే ఇకముందు ఏ శాసనసభ అయినా భూమిని సంబంధించిన శాసనంచేస్తే దాన్ని న్యాయస్థానాలు పోయే రోజే వుండదని, అది ఎంత బాధాకరమైనదీ, అన్యాయమయినా భరించక తప్పదని అన్నారు.

కేరళకాంగ్రెసు శాసనసభ్యుడు శ్రీ రాఘుమీనన్ కూడా తీర్మానాన్ని సమర్థించిన వారిలో ఒకరు

శ్రీ సి. రాజగోపాలాచారి ఇలా ప్రసంగించారు.

"ప్రభుత్వం ఇప్పుడు చేస్తున్న పరిణామం స్వప్రయోజనమే గాని ప్రజలకు ఎలాంటి ప్రయోజనమూ లేదు. నైతికంగా చూసిన శాసనాల సహాయంతో రాజ్యాంగం ఆయుధాన్ని సమ్మతేయడం అన్యాయం. ప్రభుత్వం మాపై ఈ నిరంకుశ నిఖిల వ్యతిరేకంగా ప్రజలు పోరాడాలి. మహాత్ము శాసనమందలి ఏదైనా చేసే భూమి చట్టము ఎంత కఠినమైనదైనా, ఎంతటి పాపికమైనదైనా, అన్నిటి స్వాధీనము చేసుకునేదైనప్పటికీ దానిని వ్యతిరేకించాలనే అవకాశముకూడా వుండదని, ఇలాంటి చట్టాలవల్ల కలిగే హానికంటే తీర్మానమే నదైనా దానిని సరిచేయడము సాధ్యపడదని శ్రీ ఎం. కె నంబియార్ అన్నారు శ్రీ వి. పి. మీనన్ తీర్మానం చెబుతూ, ఈ రాజ్యాంగం సవరణ చేయకపోవడం అర్థిక, సాంఘిక మార్పులు వస్తాయని, ఆ మార్పులు, మరింత అభివృద్ధికితోడ తీర్చియనడంలో న. రేపం లేదని అన్నారు మాజీ మంత్రి, సీనియర్ అడ్వొకేట్ శ్రీ కె ఆర్. కరంత్ మాట్లాడుతూ, అమెరికాలో రెండు శతాబ్దాలలో రాజ్యాంగానికి 22 సవరణలు జరిగితే భారత్‌లో 13 పండ్లలో సవరణలు జరిగాయనీ, వీటి వల్ల వ్యక్తిగత హక్కులకు హాని కల్గినదని అన్నారు. ఈ రాజ్యాంగ సవరణ చర్యను ప్రభుత్వం మానుకొని, శ్రద్ధపెట్టవలసినదనీ, కాంగ్రెసేతరులకు దృష్టి నికేంద్రీకరించాలన్నారు. స్వతంత్ర పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎన్. జి. రంగా, రాజ్యాంగ సవరణలోని ప్రభుత్వ ఉద్దేశ్యాన్ని తీవ్రంగావిమర్శించారు

"సోషలిజం యొక్క లక్ష్యం మనమంతా కోరేదే. ప్రజలంతా సుఖంగా వుండడమే ఆ లక్ష్యం కాని ప్రభుత్వం చేస్తే సోషలిజం, ఆ సుఖాన్ని సాధించే ఒకే ఒక సాధనం మాత్రమే. నేను ఆ సోషలిజాన్ని వ్యతిరేకిస్తున్నాను. అది మీరు కోరే లక్ష్యానికు సమకూర్చదు. సోషలిజంలో ప్రభుత్వాదేశం ప్రకారం ప్రజలంతా విధిగా పనిచేయాలి. ఇది స్టేటిజం అంటాను. ఏదేని చేయాలో ప్రభుత్వం చెపుతుందట. మనకు అటువంటి స్టేటిజం వద్దు. దేశక్షేమం కావాలి. గాంధీజీ కూడా సోషలిజం అంటే స్వచ్ఛందంగా చేసేపని అనే అర్థంతోనే చెప్పారు. అంతేగాని ప్రభుత్వ నిర్బంధానికి లోనయ్యేది కాదు"

"ఇరవైశాలలో ప్రజలు నిజాయితీ పరులు కావడం మూలాన అచట సహకార సంస్థలు విజయవంతమై నవి. కాని మన పంచాయతీ రాజ్యం, సహకారం, ఎలా పనిచేస్తున్నాయి? గూండా రాజ్యం కావాలంటే ఈ పంచాయతీ రాజ్యం కొనసాగనివండి దగ్గరదోపిడి, సాగాంటీ సహకార సంస్థలు బాగా వృద్ధికావిస్తుండి ఈ దేశంలో నీతిక ప్రమాణాలు పతనమైనవి గనుక ఇక్కడ పంచాయతీరాజ్యం, సహకారము పనిచేయజాలవు."

"కనుక ఈ చేయబోతున్నదంతా కొద్ది సంస్థలు చదువుకున్నవారు మాత్రమే. ఒక వ్యక్తికి భూమిని ఇస్తే అతడు దానికోసం ఎంతటి శ్రమించి బాగుచేసుకుంటాడు కాని దానిని ఏ సంస్థకో ఇస్తే శ్రద్ధగా చూడరు. అలాగే ఆస్తిగా ఉన్నదంతా దానిని కాపాడుకుని వృద్ధిచేసుకోవాలి."

"సర్వరక్షా పాదుపు పథకం మూలంగా ఎన్నడూ సమ్మతిపొందుకోదు. బంగారం కంట్రోలు మూలంగా పిల్లలు ఇతడికి గలు పెడతారేమోనని వేసుకోవాలి. ప్రస్తుత ప్రభుత్వాలు దేశంలో జీవనప్రమాణాలు పడిపోయాయి"

తీర్మానాన్ని శ్రీ జె. హెగ్డే ప్రవేశపెడుతూ శ్రీ బి. రామకృష్ణ దాడెడ్డి బలపరచారు. ఏకగ్రీవంగా ఆమోదించబడింది.

కేరళ ప్రతినిధులలో ఇద్దరు సభ్యులు నేటిరాత్రి ఢిల్లీ బయలుదేరుతున్నారు. ప్రధాని, రక్షణ శాఖ మంత్రి కలుసుకుని కేరళ భూసంస్కరణ విషయాలు

బెంగుళూరు సభలో విమర్శ

(సమీక్ష విలేకరి)

బెంగుళూరు, ఆగస్టు 7: "రాజ్యాంగపు 17 వ సవరణ బిల్లు మనకు దండే, దేశంలో ప్రజలకు భారీ రూపేణా వుండే అస్తవ్యస్తమైన శాసన మండలులకు తిరుగులేని అధికారము ఇచ్చుంది", అని సుప్రీం కోర్టు సీనియర్ వకీలు శ్రీ ఎం. కె. నంబియార్ నిన్న ఇక్కడ 'లిబిడారు రక్షణ' సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ చెప్పారు.

అఖిలభారత న్యాయవాదులు సమాజ్వాదీ పార్టీ స్వతంత్ర పార్టీ ఆధ్వర్యంలో ఈ సమావేశం ఏర్పాటు చేయబడింది. ఈ సమావేశంలో మాట్లాడిన వారంతా రాజ్యాంగం 17 వ సవరణను ఖండించారు ఈ సవరణబిల్లు చట్టమయితే, ఆ తరువాత తాగ.

"ఇదివరకు ఈ శాసన ద్వారా ఆస్తి నిస్వాధీనం చేసుకునే హక్కు, అధికారం మాత్రమే ప్రభుత్వానికి లభించాయని, అని అనుకుంటగేనే కాని ఇప్పుడు శ్రీనివాసా ప్రజలకు సత్య చెప్పనట్టు. కాని మనసే చ్చా స్వాతంత్ర్యాన్ని గురించి విరుద్ధంగా అనుమానంతో సంబంధాలే గడుపుతూ వుంటమా? ఈ బిల్లు ప్రకారం ప్రభుత్వం ఏ భూమినయినా; అసలు ఇష్టం వచ్చిన పనికోసం చెల్లించి వశపర్చుకోవచ్చు;"

"కేంద్ర హైకోర్టు రైతులకు భూమిని ఏనే టువంటి నిరసనలు క్రింద చేర్చకూడదని తీర్పు చెప్పడంతో శాసనం ఏదయినా చేసి మొత్తం 120 రకాల శాసనాలను అందులో ఇమిడ్చాలని ప్రభుత్వం నిశ్చయించింది. దీని ఫలితమే 17 వ సవరణ. ఇది న్యాయశాస్త్రవారి ప్రతిభ!"

"సోషలిజం యొక్క లక్ష్యం మనమంతా కోరేదే. ప్రజలంతా సుఖంగా వుండడమే ఆ లక్ష్యం కాని ప్రభుత్వం చేస్తే సోషలిజం, ఆ సుఖాన్ని సాధించే ఒకే ఒక సాధనం మాత్రమే. నేను ఆ సోషలిజాన్ని వ్యతిరేకిస్తున్నాను. అది మీరు కోరే లక్ష్యానికు సమకూర్చదు. సోషలిజంలో ప్రభుత్వాదేశం ప్రకారం ప్రజలంతా విధిగా పనిచేయాలి. ఇది స్టేటిజం అంటాను. ఏదేని చేయాలో ప్రభుత్వం చెపుతుందట. మనకు అటువంటి స్టేటిజం వద్దు. దేశక్షేమం కావాలి. గాంధీజీ కూడా సోషలిజం అంటే స్వచ్ఛందంగా చేసేపని అనే అర్థంతోనే చెప్పారు. అంతేగాని ప్రభుత్వ నిర్బంధానికి లోనయ్యేది కాదు"

"ఇరవైశాలలో ప్రజలు నిజాయితీ పరులు కావడం మూలాన అచట సహకార సంస్థలు విజయవంతమై నవి. కాని మన పంచాయతీ రాజ్యం, సహకారం, ఎలా పనిచేస్తున్నాయి? గూండా రాజ్యం కావాలంటే ఈ పంచాయతీ రాజ్యం కొనసాగనివండి దగ్గరదోపిడి, సాగాంటీ సహకార సంస్థలు బాగా వృద్ధికావిస్తుండి ఈ దేశంలో నీతిక ప్రమాణాలు పతనమైనవి గనుక ఇక్కడ పంచాయతీరాజ్యం, సహకారము పనిచేయజాలవు."

"కనుక ఈ చేయబోతున్నదంతా కొద్ది సంస్థలు చదువుకున్నవారు మాత్రమే. ఒక వ్యక్తికి భూమిని ఇస్తే అతడు దానికోసం ఎంతటి శ్రమించి బాగుచేసుకుంటాడు కాని దానిని ఏ సంస్థకో ఇస్తే శ్రద్ధగా చూడరు. అలాగే ఆస్తిగా ఉన్నదంతా దానిని కాపాడుకుని వృద్ధిచేసుకోవాలి."

"సర్వరక్షా పాదుపు పథకం మూలంగా ఎన్నడూ సమ్మతిపొందుకోదు. బంగారం కంట్రోలు మూలంగా పిల్లలు ఇతడికి గలు పెడతారేమోనని వేసుకోవాలి. ప్రస్తుత ప్రభుత్వాలు దేశంలో జీవనప్రమాణాలు పడిపోయాయి"

తీర్మానాన్ని శ్రీ జె. హెగ్డే ప్రవేశపెడుతూ శ్రీ బి. రామకృష్ణ దాడెడ్డి బలపరచారు. ఏకగ్రీవంగా ఆమోదించబడింది.

కేరళ ప్రతినిధులలో ఇద్దరు సభ్యులు నేటిరాత్రి ఢిల్లీ బయలుదేరుతున్నారు. ప్రధాని, రక్షణ శాఖ మంత్రి కలుసుకుని కేరళ భూసంస్కరణ విషయాలు

పచ్చే ఏప్రిల్‌కు తూర్పుపాక్
బెంగాల్ సరిహద్దు నిర్ణయం

కలకత్తా సమావేశంలో వివిధసమస్యలపై
అధికారుల అంగీకారం

కలకత్తా, ఆగస్టు 6 పశ్చిమ బెంగాల్, తూర్పు పాకిస్తాన్‌ల మధ్య సరిహద్దు నిర్ణయానికి సంబంధించి ఇతరులకూ అవకాశ్యకతగా ఉన్న సమస్య లన్నిటిపైన ఉభయ ప్రభుత్వాల అధికారులు ఒక అంగీకారానికి వచ్చారు.

రెండురోజులపాటు ఇక్కడ కొనసాగిన ఈ అధికారుల సమావేశం నేడు సమాప్తమైంది.

పశ్చిమ బెంగాల్, తూర్పు పాకిస్తాన్‌ల మధ్య మొత్తం 1332 మైళ్ళు పొడవు సరిహద్దును నిర్ణయించే కార్యక్రమం 1964 ఏప్రిల్‌నాటికి పూర్తి కావాలని సమావేశం అంగీకరించినట్లు భారతీయ అధికారి ఒకరు తెల్పారు

బెరుబారీ యూనియన్ విషయంలో పాకిస్తాన్ ఈ వేళ సరిహద్దు నిర్ణయానికు పటం మీద సంతకం చేసింది. భారతీయ అధికారులు సూచనను మేరకు తయారైన ఈ పటాన్ని గూర్చి నిన్న అంగీకారం కుదిరింది. మిగతా రంగాలలో సరిహద్దును నిర్ణయించే కార్యక్రమాన్ని త్వరితగతిని సాగించడానికి కూడా పాకిస్తాన్ అంగీకరించిందని ఈ అధికారి చెప్పారు

దాదాపు కొన్ని సంవత్సరాలలో 75 మైళ్ళు పొడవున సరిహద్దును సర్వే చేసి, 1600 స్తంభాలు పాతడం జరుగుతుందన్నారు.

ఈ వేళ శాసనసభలో పామీ ఇచ్చారు.

ఇదునమిత్తం ప్రభుత్వం, పోలీసుదళాన్ని పునర్వ్యవస్థీకరించి, పటిష్టం చేస్తాయని కూడా ఆయన తెలియజేశారు.

"పశ్చిమబెంగాల్ సరిహద్దుకు ఎదురుగా తూర్పు పాకిస్తాన్‌లో ఇటీవల పెద్ద పెట్టున సైనికసన్నాహాలు జరుగుతున్నందుకు" ఆందోళన వెల్లడిస్తూ ప్రతిపక్షనాయకుడు శ్రీ శశాంకశేఖర్ సన్యాల్ ప్రతిపాదించిన ఒక సాధారణ తీర్మానానికి సమాధానంగా ముఖ్యమంత్రి ఈ సంగతి చెప్పారు.

రు6లక్షలు ఖరీదుచేసే రెడీమేడ్ దుస్తులు

రష్యాకు భారత్ సరఫరా: వస్తుసామగ్రి కొనుగోలు ఒప్పందాలు

మాస్కో, ఆగస్టు 6: భారత దేశంనుండి అనేక రకముల వస్తువులను కొనటానికి రష్యా సన్నాహాలు చేస్తోంది. వాటిలో ముఖ్యంగా అల్లిక దుస్తులు, ఉన్ని దుస్తులు, చేతి రుమాళ్ళు ఉంటాయి.

భారత్ రష్యాకు సుమారు రు.6 లక్షలు ఖరీదుచేసే 1 లక్ష రెడీమేడ్ వస్త్రాలను సరఫరా చేయటానికి ప్రభుత్వ వ్యాపారసంస్థ, రష్యనులతో మధ్య ఒప్పందాలు జరిగాయి భారత్ స్వాకు సిగ్నట్లు, రేజర్‌బ్లేడులు, చెప్పులు సరఫరా చేయటానికి ఉభయదేశాల మధ్య ఇంతకుముందుసే వప్పందాలు జరిగాయి

ఇతర వస్తువుల విషయంలో చేసుకున్న ఒప్పందాలనుసరించి భారత్ రు 4 లక్షలకు పైగా అల్లికదుస్తులను, రు 2 లక్షల ఖరీదు చేసే ఉన్నదుస్తులు రు 13 లక్షల పైచిలుకు తాకు చుట్టుకునే చిన్నసామాను సరఫరా చేస్తుంది రష్యా వ్యాపారసంస్థ అధికారులు భారత దేశాల్లో ప్రత్యేకంగా వచ్చారు. రు 13 లక్షల ఖరీదైన మేకోళ్ళు సంవత్సరంలోగా అర్థరిచ్చారు. వారు 1,39,000 చేతి రుమాళ్ళు సుమారుగా కొంటున్నారు.

ఇతర భారత వస్తువులను కొనటానికి ప్రస్తుతం సంప్రతింపులు జరుగుతున్నాయి. వాటిలో మామిడి, అనారసాలు కూడా ఉన్నాయి. రష్యన్ అధికారులు 50 టన్నుల అనారసం సంవత్సరానికి దిగా కోరారని కాని భారత అధికారులు తక్షణం సరఫరా చేయలేక పోయారని తెలుస్తున్నది.

భారత-రష్యాల మైత్రికి కృషి
డా॥ బలిగ సూచన

విజయవాడ, ఆగస్టు 5: భారత్—రష్యా మధ్య స్నేహపూర్వక గత 15 ఏండ్లలో భారతీయ ముఖ్యంగా సాంకేతికరంగంలో చాలా ప్రయోజనం కల్గింది. అని భారత—రష్యా సాంస్కృతిక సంఘాధ్యక్షుడు డా. ఎ. వి. బలిగ విస్తు భక్తుడు చెప్పారు.

భారత-రష్యా సాంస్కృతిక సంఘం రాష్ట్రశాఖ సమావేశానికి అధ్యక్షత వహించిన సందర్భంగా మాట్లాడుతూ, ఉభయదేశాలమధ్య ప్రస్తుతమున్న స్నేహాన్ని మరింత దృఢపరచ మొక్కుబోవడంవల్ల మనకే ప్రయోజనకరమని, ఇందులోనాను ఇవటి కంటే ఎక్కువగా ప్రతినిధివర్గాలను రష్యాకు పంపాలని డా. బలిగ అన్నారు.

డా. ఎస్. ఎం. జయసూర్య సమావేశానికి ప్రారంభోపన్యాసంచేస్తూ అణ్వస్త్ర పరీక్షల నిషేధపు ఒప్పందాన్ని అమెరికా, ఇంగ్లండ్, రష్యా దేశాలు కుదుర్చుకోగల్గినందుకు హర్షాన్ని వెల్లడించారు. సోవియట్ కన్సుల్—జనరల్ (మద్రాసు) శ్రీ ఇవాన్ ఎస్. బైకోవ్ మాట్లాడుతూ భారత్‌లో అమలుజరిగే మిశ్ర రకాల అభివృద్ధి ప్రాజెక్టులకు రష్యా చేసిన సహాయ కృషిని వివరించారు. 1953 లో ఉభయదేశాలమధ్య కుదుర్చుకోబడిన మొదటి వాణిజ్యపు ఒప్పందం ఫలితంగా 1953 నుండి గత ఏడాదికి వాణిజ్యపు విలువ రు. 94 లక్షల నుండి 6600 లక్షలకు పెరిగిందన్నారు. ఉభయ దేశాలమధ్య సాంస్కృతిక, శాస్త్రీయ సహకారము వృద్ధి చెందుతున్న ఫలితంగా భారత—రష్యా ప్రజలు మరింత సన్నిహితు లయ్యారని శ్రీ బైకోవ్ అన్నారు.

అణ్వస్త్ర పరీక్షల నిషేధపు ఒప్పందానికి హర్షాన్ని వెల్లడిస్తూ సమావేశము తీర్మానించింది. భారత—సోవియట్ సాంస్కృతిక సంఘం రాష్ట్ర విభాగాని కిడా, జయసూర్య అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు.

సోవియట్ ప్రజల సంస్కృతి, ఆరోగ్యము, విద్య విషయాలను తెలియజేసే ఫోటోలు, పుస్తకాల ప్రదర్శనకు శ్రీ బైకోవ్ ప్రారంభోత్సవం చేశారు. ఈ ప్రదర్శన సైనికసంఘం విజయవాడ బ్రాంచి ఆధ్వర్యమున ఏర్పాటు చేయబడినది.

కార్మికులకోసం చవక అంగళ్ళు

పెద్ద పారిశ్రామిక సంస్థల్లో నెలరోజుల్లో ఏర్పాటు

న్యూఢిల్లీ, ఆగస్టు 6 మూడువందలు, అంతకంటే ఎక్కువమంది కార్మికులు పనిచేసే ప్రతి పారిశ్రామిక సంస్థలోనూ, కార్మికుల ఉపయోగం నిమిత్తం సహకార అంగళ్ళను, లేదా చవక దుకాణాలను ఒక నెలరోజుల్లోగా వెంకొల్పాలని పారిశ్రామిక శాంతిర్మాణం అమలుపు గమనిస్తూవుండే త్రిపక్ష స్థాయిసంఘం నిన్న తీర్మానించింది.

గతడిసెంబరులో నిర్వాటులయిన ఈ సంఘం తొలి సమావేశం కార్మికమంత్రి గుల్జారీలాల్ నందా అధ్యక్షతను జరిగింది. ధరలగురించి చాలాసేపు చర్చ జరిగింది. అధికలాభాలు తీసే వ్యాపారస్తులపై రాష్ట్రప్రభుత్వాలు కర్కశ నిబంధనను ఉపయోగించి తక్షణచర్యలు తీసుకోవాలనికూడా నిర్ణయం జరిగింది.

యూనియన్ కార్మిక ప్రతినిధులు, వ్యాపారస్థుల ధరలను సబబైన స్థాయిలో ఉంచే ఒత్తిడి తమ ప్రయత్నాలనీ, ఇదుకు భిన్నంగా ప్రవర్తించేవారిపై ప్రభుత్వం చర్య తీసుకోవాలనీ అన్నారట.

నిర్మాణాలు జరుగుతున్న తావులో కార్మికులనిమిత్తం సమాధిగాలు కట్టేటి, అక్కడకూడా తుమాది అంగళ్ళను ఏర్పాటు చేయవలసిందిగా కంట్రాక్టర్లను కోరాలని శ్రీ డాంగే చేసిన సూచనను సమావేశంలో అంగీకరించారు.

మరి మూడుగా చవక దుకాణాలలో అమ్మే వస్తువులన్నీ ఈ అంగళ్ళలో అమ్మతారనీ కంట్రోలు చేయబడిన వస్తువులన్నీ వీటికి సరఫరాచేసే బాధ్యతనను ప్రభుత్వం వహిస్తుందనీ శ్రీ నందా అన్నారట.

సరిహద్దు రక్షణ:
పి. సి. సేన్ హామీ

తూర్పు పాకిస్తాన్—పశ్చిమబెంగాల్ సరిహద్దులో పరిస్థితి శాంతియుతంగా గనే ఉంచే దుకు "కట్టుబట్టమైన చర్యలు" తీసుకోడం జరిగిందని ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్

సినిమా హాలులలో జాతీయగీతం

న్యూఢిల్లీ, ఆగస్టు 4: దేశంలోని అన్ని సినిమా హాలులలో ఆట ముగిసిన వెంటనే జాతీయ గీతం వినిపించే పద్ధతి అమలు చేయాలని భారత ప్రభుత్వం నిశ్చయించింది. అంటే ఇది మధ్యాహ్నం ఆటకు, సాయంత్రం మొదటి ఆటకు వర్తిస్తుంది. జాతీయ రక్షణమండలి పార్లమెంటరీ వ్యవహారాల సంఘం సిఫార్సుపై ఈ నిర్ణయం చేసింది ఫిల్మ్ డివిజన్ ఇదివరకే ఒక రీతి గుచిత్రాన్ని నిర్మించింది. ఒక మామూలు చిత్రాన్ని నిర్మించింది. రంగుచిత్రంలో జాతీయ పతాకంపై గీతం మొదటి చరణం ప్రదర్శింపబడుతుంది దీనిని చూడాలు, బొంబాయి కల

శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ:

బి. ఇ. ఫలితాలు

తిరుపతి, ఆగస్టు 5 : 1963 ఏప్రిల్ మే నెలల్లో జరిపిన బి. ఇ. డిగ్రీ పరీక్షలలో క్రింది నంబర్లు గల అభ్యర్థులు ఉత్తీర్ణులైనారు.

బి. ఇ. (I)

పూర్తి పరీక్షలో ఉత్తీర్ణులు : 681 83 84 87 88 90 నుండి 92 94 నుండి 96 98 703 05 09 10 12 13 15 17 20 నుండి 23 25 27 28 32 34 39 42 43 47 నుండి 51 55 57 58 60 61 63 64 66 నుండి 69 71 నుండి 73 76 78 79 81 నుండి 83 90 93 నుండి 95 98 నుండి 800 02 04 05 08 09 12 14 15 18 నుండి 21 35 36 60 నుండి 63 68 నుండి 71 74 నుండి 77 80 84 88 91 92 94 96 నుండి 902 04 నుండి 06 08 నుండి 12 16 నుండి 21 23 నుండి 25 28 30 31 34 35 37 నుండి 41 43 44 46 48 50 51 53 నుండి 60 62 68 70 71 73 76 77 79 మరియు 80.

థియరీ

ఇంగ్లీషు I : 676 77 79 82 86 700 04 07 08 14 16 18 19 24 26 29 31 33 35 నుండి 37 40 41 44 46 54 5659 62 70 74 75 77 80 84 నుండి 86 88 89 92 96 97 806 07 10 11 13 16 17 22 26 నుండి 29 31 42 64 65 67 72 73 81 నుండి 83 85 86 89 90 903 22 26 27 32 33 42 45 49 52 61 63 65 నుండి 67 69 74 81 90 మరియు 91.

మేథమెటిక్స్ I : 676 79 82 86 704 07 14 19 24 26 31 33 35 37 40 44 46 54 56 59 62 77 80 85 86 89 96 97 806 07 10 11 16 17 22 26 నుండి 29 50 64 65 73 82 83 85 89 90 922 26 27 42 45 49 52 65 74 81 83 87 మరియు 93.

మేథమెటిక్స్ II : 679 82 86 704 07 14 18 19 24 31 33 85 నుండి 37 40 41 44 54 56 70 74 75 77 84 నుండి 86 89 96 97 806 07 10 11 13 16 17 22-28 29 31 41 44 48 ~~50~~ 54 56 57 64 67 72 73 82 83 85 90 903 26 27 33 42 45 52 61 63 66 67 69 74 మరియు 81.

ఫిజిక్స్ I : 676 77 79 82 86 700 07 14 18 19 24 26 29 31 33 37 40 41 59 62 70 74 75 77 80 85 86 88 806 07 10 11 13 16 17 22 26 నుండి 28 31 45 49 51 59 64 65 67 72 73 81 నుండి 83 85 86 89 90 903 22 27 32 33 42 45 49 52 61 63 65 నుండి 67 69 74 81 మరియు 85.

కెమిస్ట్రీ I : 682 86 700 04 08 16 18 19 24 26 31 33 35 నుండి 37 41 44 46 54 59 70 74 77 80 85 86 89 96 97 806 07 10 11 13 16 17 22 26 27 29 31 47 52 54 55 64 65 67 72 73 81 83 85 86 903 22 26 32 33 42 45 52 61 66 69 74 81 91 మరియు 95.

జామిట్రికల్ డ్రాయింగ్ : 676 77 79 86 700 04 07 08 14 16 నుండి 19 24 26 29 31 33 35 నుండి 37 40 41 44 46 54 56 59 62 70 74 75 77 84 నుండి 86 88 89 92 96 97 806 07 10 11 13 16 17 22 26 27 28 29 31 57 64 65 67 72 73 81 నుండి 83 85 86 89 90 903 22 26 27 32 33 42 45 49 52 61 63 65 నుండి 67 69 మరియు 81.

ఇంజనీరింగ్ మెటీరియల్స్, బిల్డింగ్ కన్స్ట్రక్షన్స్ : 676 77 79 82 86 700 04 07 08 14 16 18 19 24 26 31 33 35 36 40 41 44 46 54 56 59 62 70 74 75 80 84 86 88 89 92 96 97 806 807 10 11 13 17 22 26 నుండి 29 31 64 65 67 72 81 82 83 85 86 89 90 903 22 26 27 32 33 45 49 52 61 63 65 నుండి 67 69 74 81 మరియు 85.

కెమిస్ట్రీ I : 682 86 700 04 08 16 18 19 24 26 31 33 35 నుండి 37 41 44 46 54 59 70 74 77 80 85 86 89 96 97 806 07 10 11 13 16 17 22 26 27 29 31 47 52 54 55 64 65 67 72 73 81 83 85 86 903 22 26 32 33 42 45 52 61 66 69 74 81 91 మరియు 95.

జామిట్రికల్ డ్రాయింగ్ : 676 77 79 86 700 04 07 08 14 16 నుండి 19 24 26 29 31 33 35 నుండి 37 40 41 44 46 54 56 59 62 70 74 75 77 84 నుండి 86 88 89 92 96 97 806 07 10 11 13 16 17 22 26 27 28 29 31 57 64 65 67 72 73 81 నుండి 83 85 86 89 90 903 22 26 27 32 33 42 45 49 52 61 63 65 నుండి 67 69 మరియు 81.

ఇంజనీరింగ్ మెటీరియల్స్, బిల్డింగ్ కన్స్ట్రక్షన్స్ : 676 77 79 82 86 700 04 07 08 14 16 18 19 24 26 29 31 33 35 36 40 41 44 46 54 56 59 62 70 74 75 77 80 84 86 88 89 92 96 97 806 807 10 11 13 17 22 26 నుండి 29 31 64 65 67 72 81 82 83 85 86 89 90 903 22 26 27 32 33 45 49 52 61 63 65 నుండి 67 69 74 మరియు 81.

బిల్డింగ్ డ్రాయింగ్ : 676 77 79 82 86 700 04 07 08 14 16 18 19 24 26 29 31 33 35 36 40 41 44 46 54 56 59 62 70 74 75 77 80 84 85 88 89 92 96 97 806 07 10 13 16 17 22 26 నుండి 29 31 57 64 65 67 72 73 81 నుండి 83 86 89 90 903 22 26 27 32 33 42 49 52 61 63 65 నుండి 67 69 74 86 మరియు 88.

ప్రాక్టికల్స్

ఫిజిక్స్ I: 676 77 79 82 86 700 04 07 08 14 16 19 29 31 33 35 నుండి 37 40 54 56 59 62 70 74 75 77 80 84 85 88 89 92 96 97 806 07 10 13 16 17 22 26 నుండి 29 31 57 64 65 67 72 73 81 నుండి 83 86 89 90 903 22 26 27 32 33 42 49 52 61 63 65 నుండి 67 69 74 86 మరియు 88.

కెమిస్ట్రీ I: 676 77 79 82 86 700 04 07 08 14 16 18 22 26 నుండి 28 64 65 67 73 81 నుండి 83 86 89 90 903 22 26 27 32 33 42 45 49 52 61 63 65 నుండి 67 69 74 81 నుమరియు 86.

కెమిస్ట్రీ I : 676 77 79 82 700 04 07 08 14 16 18 24 26 29 35 నుండి 37 40 41 44 46 56 59 62 70 74 75 77 80 84 నుండి 86 88 89 92 96 97 806 11 13 16 17 26 నుండి 29 31 51 53 58 65 67 72 73 81 82 85 86 89 90 903 22 26 27 32 33 42 45 49 61 63 65 66 69 81 83 నుండి 85 89 91 నుండి 93 మరియు 95.

వర్క్‌షాప్ ప్రాక్టీస్ I : 676 77 79 82 86 700 04 07 08 14 16 18 19 24 26 29 31 33 35 నుండి 37 40 41 44 46 54 56 59 62 70 74 75 77 80 84 నుండి 86 88 89 92 96 97 806 07 10 11 13 16 17 22 26 నుండి 29 31 64 65 67 72 73 81 నుండి 83 85 86 89 90 903 22 26 27 32 33 42 45 49 52 61 63 65 నుండి 67 69 74 మరియు 81.

791 887 893-913 947 964 మరియు 975 నంబర్లుగల అభ్యర్థుల ఫలితాలు తరువాత ప్రకటింపబడును.

బి. ఇ (III)

(సప్లిమెంటల్— మద్రాసు యూనివర్సిటీచే నిర్వహణ)

ఎలెక్ట్రికల్ బ్రాంచి : లేరు.

సివిల్ బ్రాంచి : లేరు.

బి. ఇ. (ఫైనల్)

సివిల్ బ్రాంచి : లేరు.

మెకానికల్ బ్రాంచి

హీట్ ఇంజిన్స్ 2: 1107 మాత్రం.

డిజైన్, డ్రాయింగ్ : 1107 మాత్రం

ఇంజనీరింగ్ ఎకనామిక్స్ : 1107 మాత్రం.

ఎలెక్ట్రికల్ బ్రాంచి : లేరు.

పెకింగ్ సభనుంచి రష్యన్ల నిష్క్రమణ

పెకింగ్, ఆగస్టు 6 : నేపాల్ సోషలిస్టు రిపబ్లిక్ ప్రథమ రాక నందర్భంలో జరిగిన సమావేశంలో చైనా ప్రధానోపన్యాసకుడు రష్యన్ సిద్ధాంతాలను తీవ్రంగా విమర్శించినందుకు నిరసనగా రష్యా, తూర్పు యూరప్ మంగోలియా రాయబారులు సభనుండి నిష్క్రమించారు



'పోచంపాడు ప్రాజెక్టుశంకుస్థాపనోత్సవ సందర్భంలో ప్రధానినెహ్రూ ఉపన్యాసానికి రాష్ట్రసమాచారశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు అనువాదం చెబుతున్నప్పటి చిత్రం.

రాష్ట్రకాంగ్రెస్ ఎన్నికలు:

అందరి సహకారం ఉంటే సవ్యంగా జరిగే ఎత్తు

జాదవ్ ఆకాంక్ష: తన, తన ఎన్నిక ఉద్యోగుల ప్రయత్నాలపై వివరణ

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 6: "ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ సంస్థ ఎన్నికలు సాధ్యమైనంతవరకు సామరస్యంతో నిర్వహించడానికి ప్రధాన ఎన్నికోద్యోగినైన నేను, నేను నియమించిన జిల్లా ఎన్నికోద్యోగులు సర్వవిధాల ప్రయత్నిస్తున్నాం. మాకు ఇందుకు సంబంధించిన వారందరి సహకారము లభించగలదనే ఇంకా ఆశిస్తున్నాను" అని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ప్రధాన ఎన్నికోద్యోగి శ్రీ తులసీదాస్ జాదవ్ ఇవాళ ఆంధ్రపత్రిక ప్రతినిధికి చెప్పారు.

శ్రీ జాదవ్ ఇవాళ షోలాపూర్ నుంచి హైదరాబాద్ వచ్చారు. రేపు రాత్రి ఢిల్లీ వెళ్లి మళ్లీ ఆగస్టు 15 న ఇక్కడికి తిరిగి వస్తారు. అఖిలభారత కాంగ్రెస్ సమావేశాలు చూసుకువస్తా మన్నారు.

జిల్లా ఎన్నికోద్యోగులను తారుమారు చేశారనే ఆరోపణపై ప్రశ్నించగా శ్రీ జాదవ్ ఇలా అన్నారు : "20 జిల్లాల్లో ఎన్నికలు నిర్వహించారి. కేంద్ర మంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రిని సంప్రదించనిదే నేను ఏమీ చేయడంలేదు. ఎన్నికోద్యోగులను వేసినా, వారు రాకపోతే వేరేవారిని నియమించినా వారిలో వారిని సర్దుబాటు చేసినా శ్రీ శాస్త్రి ఆమోదము లేనిదే చేయడంలేదు. కొన్ని ఆటంకాలవల్ల అనుకున్నవారు రాకపోతే ఎన్నికలు జరుగవలెను గదా. అందుకోసం మధ్య ఏర్పాట్లు, సర్దుబాట్లు తప్పవు. వందల కొలది సహాయ ఎన్నికోద్యోగులను కూడా జిల్లా ఎన్నికోద్యోగుల సిఫార్సుపై చేయవలసి ఉంది. నేను నియమించినవారినే గాక ఇబ్బంది వస్తే మరికొంతమందిని సర్దుబాటు చేయడానికి నిర్దేశించి ఉన్నాము. అటువంటివారు ఇవాళ ఒకరు వచ్చారు. అనంతపురంజిల్లా ఎన్నికోద్యోగి నేడో రేపో వస్తానని వ్రాశాడు. అల్లాగే నిజామాబాద్‌వారు అన్నారు. ఖమ్మం, నెల్లూరు, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అనుకున్న ప్రకారం అనుకున్నవారు రాలేదు. వేరే ఏర్పాట్లు చేసుకున్నాము. సర్దుబాటు ధోరణి లేకపోతే వ్యవహారం నడవదు.

జిల్లా ఎన్నికోద్యోగులు కాంగ్రెసులో భిన్నాభిప్రాయాలు కలవారిని కలుసుకొని సామరస్యంతో వ్యవహారాలు నడుపుకొని పోవడానికి, ప్రశాంతంగా ఎన్నికలు జరుపడానికి యత్నము చేస్తున్నారు. కొన్నిచోట్ల సహకారము బాగా లభిస్తోంది. కొన్నిచోట్ల అందుకు యత్నాలు జరుగుతున్నాయి.

మరి యూనిట్‌వారీ సభ్యత్వ జాబితాలు లేకపోతే ఎన్నికలు జరుపడము కష్ట సాధ్యమని మీరు హెచ్చరించారా అనగా, 'యూనిట్‌వారీ జాబితాలు ఉండటము ఉత్తమోత్తమం. కనీసం మండలివారీగా జాబితాలు ఉండాలి. ఆ జాబితాలు నాకు జిల్లా ఎన్నికోద్యోగులకు తృప్తి కలిగించాలి. జాబితాలు సక్రమంగా లేనిచోట నేను చెప్పినట్లు ఎన్నికలు జరుపటము సాధ్యంగాదు.

శ్రీ తులసీదాస్ ఇవాళ మధ్యాహ్నం ప్రదేశ్ కాంగ్రెస్ కార్యాలయానికి వెళ్లి జాబితాలు పరిశీలన చేస్తారు.

ఈలోపల వివిధ జిల్లాలనుంచి నియోజకవర్గాల విభజన, వోటర్ల సర్దుబాట్లు సరిగా జరగలేదని శ్రీ జాదవ్‌కు ఫిర్యాదులు దాఖలు చేయబడుతున్నవి. జిల్లాల నుంచి అన్ని వర్గాలవారు వచ్చి శ్రీ జాదవ్‌తో సమాలోచనలు చేస్తున్నారు. ఏరోజు కారోజు శ్రీ జాదవ్ అధిష్ఠాన వర్గానికి ఎన్నికల నిర్వహణ తీరును అందులో ఉంటున్న సాధక బాధకాలను నివేదిస్తూనే ఉన్నారు.

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చర్చ

న్యూఢిల్లీ, ఆగస్టు 5: అమెరికా ప్రసారాలకు సంబంధించిన భారత అమెరికాల ఒప్పందాన్ని గురించి పరిహరిద్దులపై చైనా సైన్యాల సమీకరణను గురించి కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం, యీ 7 న చర్చ జరుపుతుంది,

14 భాషలో దేశభక్తి గీతాలు

మద్రాసు, ఆగస్టు 6: దేశంలోని 14 ప్రధానభాషలలోను ఉన్న భక్తి గీతాలను సంకలితపరచి చిన్న చిన్న గ్రంథాలుగా ప్రకటించడానికి సాహిత్య అకాడమీవారు నిశ్చయించుకున్నారు ఇంతకు మునుపే హిందీలో "భారత్ గీత్" అని, ఆస్సామీలో "దేశేద్ దక్" అని రెండు గ్రంథాలను ప్రకటించారు

తక్కిన 12 భాషలలోను గూడా ప్రకటించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. తమిళ గీతాల సంకలనాన్ని వచ్చినెలలో విడుదలచేస్తారు.

ప్రతివ్యక్తి తప్పక హర్షించే విషయం

ప్రధాని నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 6: అణ్వస్త్ర పరీక్షల నిషేధ ఒప్పందంపై సంతకాలు జరిగేందుకు శాంతికోరే ప్రతి వ్యక్తి తప్పక సంతోషిస్తాడని ప్రధాని నెహ్రూ వ్యాఖ్యానించారు.

ప్రధానమంత్రి నెహ్రూ ఈ ఒప్పందంపై సంతకాల పందర్భంలో 'టాస్' ఢిల్లీ విలేఖరికి పంపిన దినపత్రికల ప్రకటనను అందజేశారు. మాస్కోలో ఇవ్వాళ అణ్వస్త్ర పాటువపరీక్షల పరిమిత నిషేధపు ఒప్పందంపై సంతకాలు జరగుతూ వుండటం శాంతికోరే ప్రతివ్యక్తికీ సంతోషదాయకం. ఇది పరిమితమైన ఒప్పందమే కావచ్చు. నిరాయుధీకరణకు మనల్ని ఎంతోదూరం ఇది తీసుకు పోలేకపోవచ్చు. అయినా ఇది చాలా ప్రధానమైనది. ప్రచ్ఛన్న యుద్ధంవల్ల బిగ్రబిగిసిన పరిస్థితిని ఇది మొదటిసారి సడలగొట్టింది. ఇది రెండు విభిన్న మార్గాల మధ్యగల జలవిభాగరేఖ వంటిదని నావుద్దేశం. అందుచేత దీనికి చాలా ప్రాధాన్యతున్నది. నిరాయుధీకరణకూ, శాశ్వత శాంతికి దారితీసే ఇతరచర్యలకు ఇది నాందికాగలదని అనుకోనేహక్కు మనకుందని నా అభిప్రాయం.

ఈ గొప్ప విశిష్టతను సాధించినందుకు దీనిపై సంతకాలు చేస్తున్నదేశాలు అభినందనార్హాలు. మేము ఎప్పుడూ కూడా వివిధ వ్యవస్థలతో కూడిన దేశాలమధ్య శాంతియుత సహజీవనాన్ని కోరుతున్నాము, నిరాక్రమణసంఘాలు యుద్ధ ప్రమాదాన్నితగ్గించి, శాంతియుత సహజీవనానికి తోడ్పడిన వాతావరణాన్ని కలిగిస్తాయి. అందుచేత వీలైనచోటల్లా అటువంటివి చేసుకోవటం మంచిదని మేము ఇదివరకే సూచించాము.

ఈ ఒప్పందంపై సంతకం చేయటానికి భారతదేశం సిద్ధంగావున్నదని మేము అప్పుడే సూచించాము. త్వరలోనే అది జరుగగలదని ఆశిస్తున్నాను.

శ్రీ కృశ్చేవ్ సారథ్యాన సోవియట్ ప్రభుత్వం ఈ ఒప్పందం కుదరటానికి చేసిన ప్రత్యేకకృషి ప్రశంసనీయము అభినందనార్హమైనది.

రష్యా, అమెరికా, బ్రిటన్ మంత్రుల చర్చలు

ఉభయకూటాల సంబంధాల వృద్ధికి కృషి

మాస్కో, ఆగస్టు 6 : ప్రాక్పశ్చిమ రాజ్యకూటాలమధ్య సంబంధ బాంధవ్యాలను పెంపొందించే వివిధమార్గాలను అన్వేషించేందుకు రష్యా, అమెరికా, బ్రిటన్ విదేశాంగ మంత్రులు నేడిక్కడ సమావేశమయారు.

విదేశాంగమంత్రుల స్థాయిలోగానీ, వీలైతే రాజ్యాధిపతుల స్థాయిలోగానీ మరో విడత సంప్రతింపులకు వీలైనా ఒక అజెండా తయారుచేయటానికి మూడుదేశాలూ ప్రయత్నిస్తూ ఉండవచ్చునని పరిశీలకులు అన్నారు.

రాజధాని వార్తలు

నిజాంఫ్యాక్టరీ చెఱకు ఉత్పత్తిదార్లకు ఎరువు

వ్యవసాయ మంత్రికి ఎం. ఎల్, ఏ. విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 5 : బోధన్‌లోని నిజాం ఎంచదార్ ఫ్యాక్టరీ చెఱకు ఉత్పత్తిదార్లకు కావలసిన ఎరువు సరఫరా సౌకర్యాన్ని చూడవలసిందిగా శ్రీ ఎం. రంగోపాల్‌రెడ్డి ఎం. ఎల్. ఏ. రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ పి. బలరామిరెడ్డికి విజ్ఞప్తిచేశారు.

ఈ ఏడాది పంచదార ఉత్పత్తిని 25 శాతం పెంచటానికి తృతీయ ప్రణాళికాంతానికి 100 శాతం పెంచటానికి చెఱకుఉత్పత్తిదార్లకు ఎరువును సరఫరా చేయటానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిశ్చయించింది కాని ఫ్యాక్టరీకి ఇంతవరకు ఎరువు సరఫరా కాలేదని శ్రీ రెడ్డి తమవిజ్ఞప్తి ఎత్తులో పేర్కొన్నారు. విత్తులు నాటిన 45 రోజులలోగా ఎరువును వేయాల్సివున్నదని కాని 60 రోజుల దాటినప్పటికీ ఎరువు లభ్యంకాలేదని వారుతెల్పారు.

ప్రభుత్వం తక్షణం 600 టన్నుల యూరియా, 1200 టన్నుల అమ్మోనియా సల్ఫేట్‌లను సరఫరా చేయించటానికి ఏర్పాట్లు చేయాలని ఈ ఎరువులు ప్రస్తుతం బోధన్ సహకార విక్రయ సంఘంవద్ద నున్నాయని వారు తెల్పారు. ప్రస్తుతం మచిలిపట్నం రేవులోఉన్న 2000 టన్నుల రసాయనిక ఎరువును రవాణా చేయటానికికూడా సంఘం సిద్ధంగా ఉన్నదని వారు చెప్పి వివరించారు. వారు ప్రభుత్వానికి అనుకూలంగా తమ కమీషనులో నుండి టన్నుకు రు 9 ఇ తగ్గించుకోటానికి కూడా సిద్ధంగా ఉన్నారని శ్రీ రెడ్డి తెల్పారు.

అదిలాబాద్‌లో మూడు రకాల ఎన్నికోద్యోగుల

హైదరాబాద్, ఆగస్టు 6; ఆదిలాబాద్ జిల్లాలో ఎన్నికోద్యోగి శ్రీ దేశ్‌ముఖ్‌కు సహాయ ఎన్నికోద్యోగులంటట్టిలు మూడువర్గాలవారు విడివిడిగా నమర్పించారు. అధికారవర్గము పక్షాన శ్రీ పి. మాధవరెడ్డి ఒక జాబితాను, ప్రత్యర్థివర్గ నాయకుడు శ్రీ కె. రాజమల్లు వేరే జాబితాను ఎన్నికాధి నియోజకవర్గాలకు సమర్పించారు. రెండు నియోజక వర్గాలకు బెల్లంపల్లి శ్రీ సాయేబల్లి వేరే పేర్లు ఖరారు: అధికారవర్గంలో శ్రీ జె. వి. నరసింగరావు వర్గము; మంత్రి దాశి చెన్నారెడ్డివర్గము మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డివర్గము వున్నవి. శ్రీ దేశ్‌ముఖ్ ఈ జాబితాలగూర్చి ఎన్నికోద్యోగి శ్రీ తులసీదాస్ జాదవ్‌తో సమాలోచనలు చేశారు.

రాజస్థాన్‌కు కరవు ప్రమాదం తొలగినట్లే

రాష్ట్రంలో వర్షాలు

జైపూర్, ఆగస్టు 4: రాష్ట్రంలో అనేక ప్రాంతాలలో భారీ వర్షాలు కురిసినందున కరవు ప్రమాదం తప్పిపోయిందని ఆయినా చెదురుగా నీరు, పశుగ్రాసం, కొరత ఇంకా కలదని ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా నేడు విలేకరులకు తెలిపారు. చాలచోట 6 నెలలదాకా సరిపడే నీరున్నదని; అయినా పరిస్థితిని గమనించాల్సి వున్నదని వివరించారు. పరిస్థితి ఇప్పుడు తృప్తికరంగానే వున్నదన్నారు.

రాష్ట్రపతి యాదగిరి క్షేత్ర సందర్శనం

భక్తి జ్ఞాన వైరాగ్యముల ప్రాధాన్యత వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 5 : భక్తి జ్ఞాన వైరాగ్యముల ప్రాధాన్యాన్ని రాష్ట్రపతి డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ యాదగిరిలో రెండవ రోజున వివరించారు.

డా. రాధాకృష్ణన్ తనకు రెండవ తరి యాదగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రాన్ని దర్శించి, దేవతామూర్తులను అర్చించి తీర్థప్రసాదాలను స్వీకరించారు. 'తత్వవేత్త' అయిన రాష్ట్రపతి శ్రీ రాధాకృష్ణన్ "శ్రీ కృత్యయోనిధి నికేతన చక్రపాణి" అనే ఆదిశంకరుల స్తుతితో దేవస్థానంవారి సన్మానానికి ప్రత్యుత్తరమిస్తూ భక్తి అనే పునాది లేనిదే వైరాగ్యం కలుగదని, అనురాగంచేత మనసును నుజ్జానం రాదని, భక్తి జ్ఞాన వైరాగ్య సాధనముంచే పరమాత్మను చేరవచ్చు నన్నారు. 'ఏకో దేవ కేశవో వా శివో వా' అన్న ఉపనిషద్ వాక్యాన్ని ఉదహరించి పరిశుద్ధాంతరంగులై ఈశ్వరారాధన చెయ్యవలె నన్నారు.

దేవాదాయశాఖ మంత్రిణి శ్రీమతి సదాలక్ష్మి, దేవస్థాన సంఘ అధ్యక్షులు శ్రీ పన్నాలాల్ పిటీ, అనువంశిక ధర్మకర్త శ్రీ భాస్కరరాయని సీతారామయ్య, దేవాదాయశాఖ కమీషనరు శ్రీ పైడి లక్ష్మయ్య, సంయుక్త డైరెక్టర్ శ్రీ కోరపాటి రంగారావు, కార్య నిర్వాహక ఉద్యోగి శ్రీ యాళ్ల జగదయ్య, అనేకమంది భక్తులు రాష్ట్రపతికి స్వాగతమిచ్చి, పుష్పమాలలు సమర్పించారు. స్థానాచార్యులు సన్మాన శ్లోకాలను చదివారు. పన్నాలాల్ పిటీ సన్మానపత్రాన్ని రాష్ట్రపతికి సమర్పించారు.

దేవాదాయశాఖ కమీషనరు శ్రీ పైడి లక్ష్మయ్య జగత్తుకు రాష్ట్రపతి అందజేస్తున్న తత్వబోధను ప్రశంసించారు. అనంతరం జరిగిన దేవస్థాన పరిపాలన మండలి సభలో దేవాదాయశాఖమంత్రిగారు ప్రసంగిస్తూ ఈ క్షేత్రోద్ధరణ ఇతోధికమైన భక్తితో పూర్తిచేయవలెనని, ప్రస్తావిత నగర నిర్మాణం పూర్తిచేయుమని అన్నారు. క్షేత్రోద్ధరణకు జరిగిన కృషిని ప్రశంసించారు.

శ్రీ పక్వాసా అస్వస్థత

బొంబాయి, ఆగస్టు 5: మైసూరు తాత్కాలిక గవర్నరుగా ఆగస్టు 7 న పదవీ స్వీకారం చేయవలసి ఉన్న శ్రీ మంగళ్ దాస్ పక్వాసా, యిక్కడి ఒక ఆస్పత్రిలో చేర్పబడి నందున మైసూర్ పోగండ్లితిలో లేరు.

అయితే శ్రీ పక్వాసా ఆరోగ్యం పరిగా ఉండకపోవటంచేత ఆయనను యీనెల 3వ ఒక స్థానిక ఆస్పత్రిలో చేర్చారు. ఆయన ఉదరకోశ వ్యాధితో బాధపడుతున్నారు. శ్రీ పక్వాసాను ఆస్పత్రిలో ఎన్నిరోజులు ఉంచవలసి వచ్చేదీ యింకా రెండురోజులకుగాని చెప్పజాలమని ఆస్పత్రివర్గాలవారు చెప్పారు.

ఏజెంట్లు కావలెను

మంచికమీషనుపై కాలెండర్లకు ఆర్డర్లు పొందుటకు అనుభవపరులైన ఏజెంట్లు మాత్రమే రావలెను. పరులకు వ్రాయండి

EMPIRE CALENDAR MFG. CO.
Post Box 6734, Calcutta-7.

మలేసియాలో చేరరాదని బ్రూనై నిర్ణయం

మనిలాలో నాయకత్రయం నిర్ణయాల వైనం: సుకర్నో అసంతృప్తి

సింగపూర్, ఆగస్టు 6:

బ్రూనై మలేసియాలో చేరదని తేలిపోయింది. బ్రిటిష్ ప్రభుత్వంతో సంప్రతింపులు అనంతరం స్వదేశం వెడుతున్న బ్రూనై ప్రతినిధివర్గంలోని వారొకరు ఈ సంగతిని ఇక్కడ వెల్లడించారు.

మలేసియా నిర్మాణం గురించి లండన్లో గతనెల జరిగిన సమాలోచనలో బ్రూనై కూడా పాల్గొన్నది. షరతులు నచ్చనందున మలేసియా ఒప్పందంపై ఆ దేశస్థులు సంతకం చేయలేదు. దరిమిలాను అక్కడివుండి తమ దేశపు ప్రయోజనాల గురించి బ్రిటిష్ ప్రభుత్వంతో సమాలోచనలు సాగించారు. పర్యవసానంగా ఉభయులూ ఒక రక్షణ ఒడంబడికకు జేసుకొన్నారు. ఈ ప్రతినిధివర్గానికి బ్రూనైసుల్తాన్ సర్ పీటర్ ఆఫ్‌సూపుద్దీన్ నాయకుడు.

మనిలాలో మలేసియాపై మలయా, ఇండోనీషియా, ఫిలిప్పీన్‌లమధ్య సమాలోచనలు సఫలమైనవన్న సంగతివిని, 'అందరికీ ఆనందం. ఈ ప్రాంతపు భద్రతకు అది మంచిది,' అని ఈ ప్రతినిధివర్గం తరుపున ఒకరు అన్నారు.

వలస, సామ్రాజ్యవాదాలపై సమష్టి పోరాటం

మలయాప్రధాని తుంకు అబ్దుల్‌రహ్మాన్, ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు దియోస్‌దాడో మాకపగల్, ఇండోనీషియా అధ్యక్షుడు అహ్మద్ సుకర్నో నిన్న మనిలాలో సంతకాలుచేసిన 'మనిలా ప్రకటన'లో, తాము వెలువర్చిన సంగీకరించిన 'మఫ్‌లిడో' సమాన్య ప్రధానలక్ష్యాలలో, వలస, సామ్రాజ్యవాదాలపై సమష్టిగా పోరాటం సాగించటం ఒకటిఅని వెల్లడించారు.

ఆరురోజులపాటు తీవ్రమైన తర్జన భర్జనలు జరిగిన తరువాత మలేసియా, మఫిలిండోల విషయంలో ఈ మూడురాజ్యాల నిర్ణయాలను వెల్లడించే ఈ ప్రకటనపై సంతకాలు చేసేటప్పుడు మలయా, ఫిలిప్పీన్స్ నాయకులు మంచి ఉషారుగా అగపించారు. మలేసియాపై రాజీ ఒప్పంద గురించి వారిరువురూ ఉత్సాహంగా మాట్లాడారు. ఇండోనీషియా నాయకుడుమాత్రం కోపంగావున్నట్లు కనిపించారు.

రాజీ ఆయనకు నచ్చినట్లులేదు.

మలేసియాగురించి ఈ ప్రకటనలోగల అంశాలు: బ్రిటిష్ బోర్నియో ప్రజలస్వయం నిర్ణయహక్కును పరిష్కరించేందుకు అక్కడి 'బృందాలు' నియమించబడిగా పనితీరు ప్రధాన కార్యదర్శిని ఈ మూడు రాజ్యాలు కోరుతాయి.

ఆ బృందాలు అక్కడికివెళ్లి పనిచేసేందుకు సహకరించవలసిందిగా మలేయా బ్రిటన్‌నూ, బోర్నియో ప్రభుత్వాన్నీ కోరుతుంది,

ఆ బృందాలు ఏవిధంగా పని చేస్తున్నదీ చూసేందుకు ఈ మూడుదేశాలూ పరిశీలకులను పంపుతాయి.

మలేసియా ఏర్పాటుకు సంబంధించిన తేదీ ఏమీ ఇందులో పేర్కొనబడలేదు.

గుజరాత్ దర్శన్ మేళా

హైదరాబాద్, ఆగస్టు 6: గుజరాత్ గవర్నరు శ్రీ మెహదీనవాజ్ జంగ్ నిన్న సాయంత్రము రవీంద్రభారతిలో 'గుజరాత్ దర్శన్ మేళా'ను ప్రారంభించారు. గుజరాత్‌నుచూస్తే అక్కడ వస్త్రయుగ వైభవము, చారిత్రిక స్థలాలను చూచి ఆనందించవచ్చని అన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అధ్యక్షోపన్యాసములో గుజరాత్ చాలా అందమైన స్థలం అనిచెప్పి ఆ రాష్ట్ర ప్రజలను అభినందించారు.

గుజరాత్ సమాచారశాఖ డైరెక్టరు శ్రీ యం. షా స్వాగతము చెప్పారు.

విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు, సమాచారశాఖ డైరెక్టరు శ్రీ నరేంద్రలూథర్ ఉదనవు ఐ. జి. శ్రీ శివకుమార్ లాల్ వచ్చారు.

చండీగఢ్, ఆగస్టు 5 : భారత సరిహద్దులపై ఏర్పడిన ప్రమాదం యథార్థమైనదనీ అది దరిదాపుల్లోకి వచ్చిందనీ పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్‌సింగ్ కైరాన్ నేడిక్కడ తెలియజేశారు.

రాజకీయ వార్తలు

పార్టీ ఫిరాయింపులు

కలకత్తా, ఆగస్టు 6: పశ్చిమబంగ శాసనసభ సభ్యులు ఇద్దరు ఇటీవల పార్టీ ఫిరాయించారు. వారు ఆ పార్టీ సభ్యులు కాదు. ఆ పార్టీ ఫిరాయించిన సభ్యుడు ఒకర

భారత్‌పై కొత్త దండయాత్ర

చైనా సైనిక సమీకరణపై టైరోపత్రిక విమర్శ

న్యూఢిల్లీ, ఆగస్టు 5 టైరోనుంచి ప్రకటితమయ్యే రజిస్టర్డ్ గెజెట్, భారత ఉత్తర సరిహద్దుపై చైనా కొనసాగిస్తున్న సైనిక సమీకరణను ప్రస్తావిస్తూ, యిప్పుడు అమల్లోవున్న యుద్ధ విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించటానికి చైనాసైన్యాలు ఇటీవల గింపబడ్డ కుండా సెకింగ్‌నుంచి ఒక హామీని రాబట్టటంలో అమెరికా సఫలమయిందని పదేపదే కొంటూ బోరబ్బాలు అంటూకి ప్రజ్ఞపి చేసింది.

కొండమైన కారణమేదీ లేకుండా చైనా బలాలు సైనికసన్నాహాలకు పూనుకోవటంలో విపరీతంగా ఉంది. అది మారుమూల ప్రాంతం. మామూలు సన్నాహాలకు దాని ని ఉపయోగించటం చాలా సున్నితమైన వ్యవహారంగా చెప్పవలసి ఉంటుంది. కాబట్టి యీ సైన్యాలను అక్కడ కేంద్రీకరించటానికి ఏదో ఒక నిర్దిష్టమైన ఆలోచన ఉన్నదని భావించవలసి ఉంటుంది. భారతదేశం మీద కొత్త దండయాత్రకు ఒక సన్నాహం మాదిరి అది చాలామందికి కనిపించి తీరుతుంది." అని ఈ జర్నల్ గెజెట్ స్పష్టంచేసింది.

'పెకింగ్ ఆలోచన ఏమిటి?'...దీనినిబట్టి పెకింగ్, కురి తదుర్దాక్రమణ పద్ధతికి దిగుతున్నట్టు నిర్ణయించుకున్నట్టు కన్పిస్తోంది' అని 'హాట్ వాచర్‌లాండ్' అనే వెదర్ లాండ్ పత్రిక ఒకటి, చైనా సైనిక సమీకరణను పేర్కొంటూ వ్రాసింది

కేంద్రశాఖలలో కొత్త పదవులు

ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 5: ఆర్థిక, దేశీయ వ్యవహారాల శాఖలమంత్రుల అనుమతి పొందవలసి ఏమంత్రిత్వశాఖకొత్తపదవులు సృష్టించరాదని కేంద్రప్రభుత్వం నిర్ణయించినట్లు గెజిటు తెలిపింది.

సచివాలయంలో సిబ్బందిని వేసుకునే పద్ధతిని పరిశీలించి, అవసరమైన సిబ్బంది ఎవరైనా ఉన్నారేమో తెలియవలసిందని కోరుతూ ప్రభుత్వం నియమించిన పాదువు సంఘం సూచనపై ఈ నిర్ణయం జరిగింది. ఈ సంఘంలో దేశీయ వ్యవహారాలశాఖ, ఆర్థికశాఖల కార్యదర్శులు, ప్రణాళికాసంఘం అదనపు కార్యదర్శి సభ్యులుగా ఉన్నారు.

ఈ సంఘం ఇంతవరకూ చేసిన పని ఏమిటో స్పష్టంగా తెలియవచ్చింది. సచివాలయంలో పని భారం పెరిగినా అదనపు సిబ్బందిని వేసుకోవలసిరావడానికి ఈసంఘం చేసినందే కారణమని అంటున్నారు.

బస్సు ప్రమాదం

మదురై, ఆగస్టు 6: రాజపాలయం దగ్గర బస్సు, కారు గుద్దుకొన్నందువల్ల జరిగిన ప్రమాదంలో 4 గురు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడినవారి నందరిని ఆస్పత్రికి తీసుకువచ్చి, ఎక్స్‌రే ఆస్పత్రిలో చేర్చారు.

శాస్త్ర పరిశోధనా రంగంలో ప్రభుత్వానికి సలహా సంఘం

శాస్త్రజ్ఞులు, విద్యావేత్తల సభ సిఫార్సు

న్యూఢిల్లీ, ఆగస్టు 5: శాస్త్ర పరిశోధనకు సంబంధించిన యావత్తు రంగాన్ని పరిశీలించి ప్రాధాన్యతలు, కార్యక్రమాలను నిర్ణయించి వివిధ సంస్థలకు మంజూరు చేసే నిధులు, ప్రాజెక్టుల విషయంలో ప్రభుత్వానికి సలహా ఇవ్వాలని ప్రముఖ శాస్త్రజ్ఞులు, విద్యావేత్తల సమావేశం శాస్త్ర పరిశోధన, సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వశాఖకు సిఫార్సు చేసింది.

సమావేశం రెండురోజులు జరిగింది. నేటితో ముగిసింది. నేటి సమావేశంలో సభ చేసిన ముఖ్య సిఫార్సులను కోడీకరిస్తూ కేంద్ర శాస్త్ర పరిశోధన, సాంస్కృతిక వ్యవహారాల మంత్రి ప్రొ. హుమయూన్ కబీర్ ఈవిషయాన్ని ప్రకటించారు.

ప్రధాని శ్రీ నెహ్రూకూడా సమావేశానికి హాజరయారు.

పైసమావేశంలో పెద్ద ప్రభుత్వ సంస్థలు, విశ్వవిద్యాలయాలు, అనధికార సంస్థల ప్రతినిధులు, ప్రముఖ శాస్త్రజ్ఞులు ఉండాలని సమావేశకర్తలు భావించినట్లు ప్రొ. కబీర్ తెలిపారు. అందులో 21 మంది సభ్యులుండాలని శాస్త్ర పరిశోధనశాఖ దానిని ఏర్పాటు చేయాలనికూడా వారు అభిప్రాయపడ్డారు.

ప్రస్తుతం శాస్త్రపరిశోధన సాగిస్తున్నవారు 15,000 మంది ఉన్నారు. వచ్చే అయిదేళ్లలో వారి సంఖ్యను రెట్టింపు చేయాలని అందుకు అదనపు నిధులు అవసరమని జర్మనీయాదాలలో సుమారు 1 శాతాన్ని శాస్త్రపరిశోధనకు కేటాయించాలని సమావేశం భావించింది.

దిగుమతికి 5 కోట్లు

శాస్త్ర పరికరాలు; పరిశోధన కవసరమైన వస్తువులను దిగుమతి చేసుకోవటానికి ప్రభుత్వం శాస్త్రపరిశోధన, సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వశాఖకు ఏటా రు 5 కోట్ల విదేశద్రవ్యాన్ని కేటాయించాలని సమావేశం సిఫార్సుచేసింది. అందులో 10 శాతాన్ని మంత్రిత్వశాఖ నిధులలో ఉంచాలని మిగతా మొత్తాన్ని విశ్వవిద్యాలయాలు, జాతీయ ప్రయోగశాలలకు గువాటి సంస్థాని సమావేశం సూచించింది.

శాస్త్ర సంబంధమైన ఉద్యోగ నియామకాలలో నిబంధనలు సడలించాలని, ప్రయోగశాలలు, పారిశ్రామిక సంస్థలు పరస్పరం శాస్త్రజ్ఞులను వంచుకోవటం ఎక్కువగా జరగాలని కొన్నిరంగాలలో విదేశ నిపుణులను తీసుకుంటూ అంతర్జాతీయ పరికరాల రూపకల్పన, ఉత్పత్తి విషయాలలో సందేశంవారిచ్చే సాంకేతిక సమాచారానికి మొదటి ప్రాధాన్యత నివ్వాలనికూడా సమావేశం సూచించింది.

గఫార్‌ఖాన్ ఆరోగ్యం

అవామీనాయకుల హెచ్చరిక

కరాచీ, ఆగస్టు 5: లాహోర్ జైలులో ప్రస్తుతమున్న ప్రజానాయకుడు ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్ కోర్కెలు తీర్చకపోతే, ప్రత్యక్ష చర్య ప్రారంభించగలమని పెషావరు సెంట్రల్ జైలులో శిక్ష అనుభవిస్తున్న జాతీయ అవామీ పక్ష నాయకులు 15 గురు హెచ్చరించినట్లు తెలిసింది. గఫార్‌ఖాన్ తమ ఆరోగ్యం క్షీణిస్తున్నదని వారు వ్యక్తపరిచారు. రాష్ట్రంలో ఏదో ఒక జైలుకు తనను మార్చాలనీ కోరారట. అందుకు వప్పుకోకపోతే నిరాహారదీక్ష చేపట్టగలమని చెప్పారట.

హైదరాబాదులో దక్షిణ భారత హిందీప్రచారసభ రజతోత్సవాల సందర్భంలో జరిగిన హిందీ నాటక ప్రదర్శనాలకు రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ హాజరైనారు. హిందీ నాటకల గ్రంథావిష్కరణ జరిపారు.

గ్రామ సేవక్ దళం ఆశించినంత బాగా పనిచేయడంలేదు

ప్రాంతీయ శిబిరాన్ని ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి విచారం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 6: గ్రామీణ స్వచ్ఛంద సేవాదళముద్వారా ఇంతవరకు ఆశించినంత ఉపయోగమైన పని జరుగలేదని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు తమ విచారమును వెల్లడించారు. ఆ పథకము విఫలమైనదని అననుగాని ఆశించినంత సమర్థవంతంగా లేదన్నారు.

శ్రీ సంజీవరెడ్డి ఇవాళ ఉదయం జూబ్లీహిల్స్‌లో ఆంధ్రప్రదేశ్, మద్రాస్, మైసూరు, కేరళ, మహారాష్ట్రాలకు చెందిన పాల్గొంటున్న రాష్ట్రాలు, శాసనసభ్యుల ప్రాంతీయ అధ్యయన శిబిరమును ప్రారంభించారు పుత్సాహపరిచి! కేంద్ర సమాజవికాసమంత్రి శ్రీ ఎస్. కె. డే అధ్యక్షత వహించారు

శ్రీ సంజీవరెడ్డి ఇలా చెప్పారు: "ఆంధ్రప్రదేశ్‌లో పంచాయతీరాజ్యం ఏర్పడి అయిదేళ్లు అయింది. దానిగూర్చి విమర్శించవలసిన సమయం వచ్చింది. ఈ పథకమునకు ప్రజలయందు నమ్మకము, విశ్వాసము పుదాలి. లేకపోతే దేశాభివృద్ధి దెబ్బతిని ప్రజాస్వామ్యమే విఫలమౌతుంది.

ఈ పథకమును అమలు జరిపినప్పుడు ఇతర రాష్ట్రాలలో వివిధ అభిప్రాయాలు వెల్లడించబడినాయి. ఇప్పుడు దాదాపు అన్నిరాష్ట్రాలు పంచాయతీరాజ్య పథకములు అమలుజరుపుతున్నాయి. ఫలితాలు ప్రముఖంగా లేకపోయినా ప్రోత్సాహకరముగా వున్నాయి. అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజలను జోడించకపోతే వారికి ప్రజాస్వామ్యంలో విశ్వాసము కోల్పోతుంది.

కొన్నిచోట్ల తప్పులు జరిగివుండవచ్చు. వానిని దిద్దుకుంటున్నాము, ఆంధ్రప్రదేశ్‌లో సమస్త పరిస్థితులకు అనుగుణంగా పంచాయతీ సమితులు, జిల్లాపరిషత్ చట్టము సవరించబడింది. రాష్ట్రంలోని పంచాయతీలు, పంచాయతీ రాజ్యవ్యవస్థలు బాగా పనిచేస్తున్నందుకు సంతోషముగా వుంది"

ఆంధ్రప్రదేశ్‌లో పంచాయతీరాజ్య పథకము అమలు 20 వేల గ్రామాలకు ప్రశాంతముగా, సక్రమంగా ఎన్నికలు జరిగిన తీరును ముఖ్యమంత్రి వివరముచేశారు. మొట్టమొదట ఈ పథకమును అమలు జరిపినప్పుడు ఇతర రాష్ట్రాలలో వివిధ అభిప్రాయాలు వెల్లడించబడినాయి. ఇప్పుడు దాదాపు అన్నిరాష్ట్రాలు పంచాయతీరాజ్య పథకములు అమలుజరుపుతున్నాయి. ఫలితాలు ప్రముఖంగా లేకపోయినా ప్రోత్సాహకరముగా వున్నాయి. అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజలను జోడించకపోతే వారికి ప్రజాస్వామ్యంలో విశ్వాసము కోల్పోతుంది.

కొన్నిచోట్ల తప్పులు జరిగివుండవచ్చు. వానిని దిద్దుకుంటున్నాము, ఆంధ్రప్రదేశ్‌లో సమస్త పరిస్థితులకు అనుగుణంగా పంచాయతీ సమితులు, జిల్లాపరిషత్ చట్టము సవరించబడింది. రాష్ట్రంలోని పంచాయతీలు, పంచాయతీ రాజ్యవ్యవస్థలు బాగా పనిచేస్తున్నందుకు సంతోషముగా వుంది"

"ఆర్థిక వనరులు పరిమితం సహకార సమాజం ద్వారా మాత్రమే సుసాధ్యం. అందు లకు ప్రతిరంగంలో సహకారం అవసరం. కొద్దిమంది కార్యనిర్వాహకులకు పరిమితమైన ప్రభుత్వాన్ని ప్రజాప్రభుత్వమనటానికి వీలుకాదు.

అత్యవసర పరిస్థితి ఏర్పడిన తరువాత రక్షణకోసము అధికారములు విధించవలసి వచ్చింది. దీనివలన అభివృద్ధి కార్యక్రమాలకు అవరోధము కలిగి స్వప్రయోజనము ఏర్పడింది. అభివృద్ధి, రక్షణ కార్యక్రమాల సమన్వయం జరగాలి. అప్పుడుగాని ప్రజాస్వామ్యం మనుగడకు, అభివృద్ధికి మార్గము ఏర్పడదు.

జాతిముమీద గ్రామీణ స్వచ్ఛంద సేవకులు అధిక సంఖ్యలో వున్నారు అయితే ఈ పథకము వలన నిర్దుష్టమైన ఫలితములు లభించలేదు చైనా దురాక్రమణ దృష్ట్యా సమగ్రమైన సర్వజనీన ప్రబోధ కార్యక్రమం వుండాలి ఈ లక్ష్య సాధనకోసమే గ్రామీణ స్వచ్ఛంద సేవక్ దళం ఏర్పాటు జరిగింది." అని శ్రీ ఎస్. కె. డే. చెప్పారు.

ప్రారంభంలో వ్రణాళికలమంత్రి డాక్టర్ యం. చెన్నారెడ్డి ప్రతినిధులకు స్వాగతం చెప్పారు.

"ఆంధ్రప్రదేశ్‌లో పంచాయతీ రాజ్యవ్యవస్థలకు సాధ్యమైనంత ఎక్కువ అధికారం, బాధ్యతలను అప్పగించాలని ప్రభుత్వము నిశ్చయించింది. నిర్మాణాలు ఒకదానితరువాత మరొకదాని పంచాయతీ సమితులకు పరిషత్‌లకు అప్పగించడము జరుగుతోంది. ఇటీవల రాష్ట్ర పంచాయతీ మంత్రుల సమావేశం జరిగింది. ఇందులో సమితికి ఒక్కరు చొప్పున 440 మంది సభ్యులు వున్నారు', అని డాక్టర్ చెన్నారెడ్డి చెప్పారు.

"గ్రామీణ స్వచ్ఛంద సేవాదళం గూర్చి మాట్లాడుతూ ఇందులో చాలా బినామీ సభ్యత్వము వుందని, దానిని సరిచేసే పటిష్టం చేయాలని ఆయన అన్నారు.

కేంద్ర సమాజవికాస ఉపమంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి పదవ సమ్మేళనాన్ని ప్రారంభిస్తూ రాష్ట్రాలకు పంచాయతీరాజ్య పథకము అమలు జరుగుతోందని అన్నారు. దేశంలో 150 మంది గ్రామీణ స్వచ్ఛంద సేవకులు పూనా రనీ లో 4½ లక్షలు స్త్రీలు వున్నట్లు శ్రీ బి ఎస్ మూర్తి తెలియజేశారు.

ఈ అధ్యయన శిబిరము మూడురోజులు జరుగుతుంది. ప్రతినిధులు జట్లుగా విడి వివిధ సమస్యలను చర్చిస్తారు.

వివేకానందుని జీవితకథ

రోలాగ్రంథం భారత భాషల్లోకి తర్జుమా

మద్రాసు, ఆగస్టు 6: ప్రఖ్యాత ఫ్రెంచి గద్యయితృ రోమాంరోలా వ్రాసిన "స్వామి వివేకానందుని జీవితము" భారత దేశంలోని 14 ప్రధానమైన భాషలలోకి అనువదింపబడుతున్నది.

సాహిత్య అకాడమీవారు ఈపని చేయిస్తున్నారు. ఆంగ్లమే వ్రాసిన "శ్రీరామకృష్ణ పరమహంస జీవితం"లో స్వామి వివేకానందుడు జీవితాన్నిగూర్చివున్న అంశాలనుగూడా ఈ గ్రంథంలో చేర్చిస్తున్నారు

ఇది స్వామి వివేకానందుని శతజయంతి సంవత్సరంగనుక, ఈ సంవత్సరంలోనే ఇందులో కొన్ని గ్రంథాలు ప్రకటితమవుతాయని సాహిత్య అకాడమీవారు భావిస్తున్నారు

18 మాసాలలో 39 వేల మంది కాందిశీకులు

తూర్పు పాకిస్తాన్‌నుంచి ప. బెంగాల్‌కు రాక

కలకత్తా, ఆగస్టు 5: గత 18 మాసాలలో సుమారు 39,300 మంది జనం తూర్పు పాకిస్తాన్‌నుంచి పశ్చిమ బెంగాల్‌కు వలసవచ్చారని కొందరు కుటుంబ పునరావాసశాఖ మంత్రి కుమారి మైత్రేయి ఈరోజు శాసనసభలో వెల్లడించారు.

ఇలా వలసవచ్చినవారిలో 19 600 మందికి అధికార పత్రాలు ఇవ్వబడ్డాయి. ఇంతవరకూ 1000 మందికి దండకారణ్యంలో పునరావాసం కల్పించటం జరిగిందని కుమారి మైత్రేయి వివరించారు.

రక్షణ నిబంధనలపై సుప్రీంకోర్టు విచారణ

శిక్షాస్మృతి 491 సెక్షన్‌కు రాష్ట్రపతి ఉత్తర్వు వర్తించేదీ లేనిదీ తేలిపోగల సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 5: భారత రక్షణ చట్టాన్ని, ప్రివెంటివ్ డిటెన్షన్‌కు సంబంధించిన నిబంధనలను సవాలుచేసే 14 హేబియస్ కార్పస్ అప్పీళ్ళపై వాద ప్రతివాదాలు సుప్రీంకోర్టులో నేడు ప్రారంభమైనవి. ఏడుగురు న్యాయమూర్తులు గల స్పెషల్ బెంచి వీటిని విచారిస్తున్నది.

కోర్టుగది అడ్వకేట్లతో, పౌరులతో నిండిపోయింది. 80 మంది డిటెన్యూలు కూడా కూర్చున్నారు. వీరు మద్రాసు, అస్సాం బెంగాల్, బీహారు, రాజస్థాన్, యు. పి. లకు చెందినవారు.

డిటెన్యూల తరఫున వాదన ప్రారంభిస్తూ మాజీ అటార్నీ జనరల్ శ్రీ ఎం. సి. సెతల్‌వాడ్, భారత రక్షణ చట్టము, డిటెన్యూల అరెస్టుకు అధికారమిచ్చిన నిబంధనలు పూర్తిగా "రాజ్యాంగ విరుద్ధము, పక్షపాతముతో కూడినవి" అని వర్ణించారు.

"అత్యవసర కాలంలో ప్రాథమిక హక్కులను రద్దుచేస్తూ రాష్ట్రపతి ఉత్తర్వులిచ్చారు గనుక ఈ నిబంధనల క్రింద అరెస్టయిన వ్యక్తి ఏ న్యాయస్థానంలోను తన ప్రాథమిక హక్కుల సాధనకై దరఖాస్తు దాఖలుచేసే వీలు లేదు కాని రాష్ట్రపతి ఉత్తర్వు శిక్షాస్మృతి 491 సెక్షన్ క్రింద జరిగే వ్యవహారాలకు వర్తించదు. ఈ సెక్షన్ ప్రకారం హైకోర్టులు అక్రమంగా అరెస్టయిన వ్యక్తిని విడుదల చేయగల అధికారాలను కలిగివున్నవి."

"రక్షణ నిబంధనల క్రింద నిర్బంధించబడితే ఆ డిటెన్షన్ ఉత్తర్వును ఏ సలహా మండలి అయినా పునః సమీక్షించడానికి అవకాశం కలిగించబడలేదు. నిర్బంధించబడడానికి కారణాలు తెలుసుకునే వీలుకూడాలేదు. తమ వ్యవహారాన్ని అధికారులకు నివేదించడానికి అవకాశం ఇవ్వలేదు పైగా ఎవరయితే డిటెన్షన్ ఉత్తర్వు జారీచేశారో వారే తమ ఉత్తర్వును పునఃపరిశీలిస్తారు."

"కేవలం 1950 ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం క్రింద అరెస్టయినవారికి రక్షణ నిబంధనల క్రింద నిర్బంధించబడినవారికి తేడాయేమీ లేదు 1950 చట్టం క్రింద అయితే సలహామండలి ఆ డిటెన్షన్‌ను పరిశీలిస్తుంది; పైగా అపీలుకు అవకాశం వున్నది."

నిర్బంధితుల తరఫున ఇంకా శ్రీయుతులు ఎన్. సి. ఛటర్జీ, ఎన్. ఆర్ చారి, వి. కె. కృష్ణమేనన్, ఇంకా అనుభవజ్ఞులయిన న్యాయవాదులు వాదిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ తరఫున, రాష్ట్రాల తరఫున, అటార్నీజనరల్ శ్రీ సి. కె. దఫ్తరీ, సాలిసిటర్ జనరల్ శ్రీ హెచ్. ఎన్. సన్యాల్, అడిషనల్ సాలిసిటరు జనరల్ శ్రీ ఎన్. సి. గుప్త ఇంకా కొందరు న్యాయవాదులు హాజరవుతున్నారు.

పంజాబ్, బొంబాయి, హైకోర్టుల డిటెన్యూల దరఖాస్తులను త్రోసివుచ్చాలనుకోవడం హైకోర్టు మాత్రం డిటెన్యూల న్యాయస్థానాలకు పోదన్న ఉత్తర్వు శిక్షాస్మృతి 491 సెక్షన్ క్రింద సాగే వ్యవహారాలకు వర్తించదని, పైగా 30 వ రక్షణ నిబంధన రాజ్యాంగ విరుద్ధమని తీర్పు నిచ్చివున్నది

ఇప్పుడు కోర్టు వారు తేల్చవలసింది రాష్ట్రపతి ఉత్తర్వు శిక్షాస్మృతి 491 సెక్షన్‌కు కూడా వర్తిస్తుందా? లేదా? అన్నదే

కోసీనదికి వెల్లువ

దాల్వావద్ద గట్టుకు గండిపడే ప్రమాదం

పాట్నా, ఆగస్టు 5: కోసీనది విపరీతంగా పొంగి పొరలుతూ వున్నందున నేపాల్‌లోని సప్తారీ జిల్లాకు చెందిన దాల్వా గ్రామం సమీపాన నదికట్టుకు గండిపడే ప్రమాదం నెలకొనివున్నది. ఈ ప్రాంతం బీహార్‌లో కోసీ ప్రాజెక్టు కార్యస్థానానికి సుమారు 15మైళ్ళ దూరంలో ఉన్నది.

ఈ ప్రమాదంగూర్చి బీహార్ విద్యుచ్ఛక్తి పార్లమెంటరీ కార్యదర్శిగా పనిచేస్తున్న శ్రీ చైతన్యనాథ్ మెహతా నేటిరాత్రి బీర్‌పూర్‌నుండి బెరిఫోనులో వెల్లడిచేశారు.

క్రిందటివారం వరదపరిస్థితి విషమంగా తయారయ్యిందని వారు తెల్పారు.

గట్టు పగిలివస్తుందా రక్షించటానికి సుమారు 1000 మంది కార్మికులు రాత్రింబవళ్ళు పనిచేస్తున్నారని వారు చెప్పారు. దాల్వావద్ద గట్టుకు గండిపడితే ఉత్తర బీహార్‌లోని దర్భాంగ సహర్సాలలో 600 చ.మైళ్ల ప్రాంతానికి, నేపాల్‌లోని సప్తారీజిల్లాలో 100 చ. మైళ్ల ప్రాంతానికి నష్టం కలుగుతుందని వారు తెల్పారు.

పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించి తగు చర్యలను తీసుకోవటానికి కోసీ ప్రాజెక్టు చీఫ్ ఇంజనీరు శ్రీ దేవీప్ మూకర్జియా లేపు బీర్‌పూర్‌కు వెళ్తున్నారు.

దాల్వావద్ద వరదపరిస్థితి ప్రమాదకరంగా ఉన్నట్టు వారు నేటిరాత్రి ధృవపరచారు.

శ్రీ శాఖా శ్రీరామమూర్తి మృతికి సంతాపం

బొంబాయి, ఆగస్టు 1: బొంబాయి ఆంధ్రమహాసభ స్థాపకులలో ప్రముఖులైన శ్రీ శిఖా శ్రీరామమూర్తి మృతికి జూలై 28 న, బొంబాయి ఆంధ్ర మహాసభవారు తమ ప్రగాఢ సంతాపాన్ని వెల్లడిస్తూ, వారి ఆత్మకు భగవంతుడు శాంతి సిద్ధగాక అని ప్రార్థిస్తూ, వారి కుటుంబానికి పెనుభూతిని తెలియజేస్తూ తీర్మానించారు. ఈ సందర్భంగా జరిగిన సంతాపసభలో కేంద్రమంత్రి శ్రీ బి. వి. కేశవ గోపాలరెడ్డి కూడా పాల్గొన్నారు. శ్రీ శ్రీరామమూర్తి జూలై 25 న హైదరాబాద్‌లో స్వర్గస్థులైనారు.

స్వామి రామదాసు కాలధర్మం

ఆనందపురం, ఆగస్టు 3: మహాగురువర్యులు ఆనందాశ్రమము స్థాపించిన సామి రామదాసు నిరాడంబరుడుగా చరిత్రమార్గ వారి శిష్యులు పెక్కుమంది జూలై 26న శ్రీ సి. ఎన్. రావు సామి మిషనరీ వేడెమై ప్రార్థనలు జరిపారు. స్వామి ఆత్మకు శాంతి కలగాలని కోరారు. శ్రీయుతులు రామస్వామి, వరిగి హనుమంతరావు ప్రభృతులు ప్రసంగించారు. స్వ. వి

Printed and published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radhakrishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Editor S. Sambhu Prasad. Phone Madras 22244 & 21747 Hyderabad : 42703



వెలుగులోకి... ప్రతి రాత్రి

ఇరువది ఐదు ఏళ్లాయె, మేము...
జాతికి వెలుగునిచ్చుటలో సహకరించేము

భారతదేశములో ల్యాంపుయొక్క చరిత్ర అతి మనమైనది. అది దేశపు వికాసమునకూ పాండిత్యమునకూ చిహ్నముగా ఉంటోంది.
బజాజ్ ఎలెక్ట్రికల్స్‌లో పనిచేయు మాకు ఆధునిక విద్యుద్దీపము సామర్థ్యమునూ ప్రగతినీ సూచిస్తుంది...

...మన యిళ్లలోను కార్యాలయాలలోను వాల హెచ్చు విద్యుచ్ఛక్తిని వాడి సాధించిన ప్రగతి.
...ఈ 25 ఏళ్లలో మేము చేయగలిగిన మేరకు సాధించిన ప్రగతి....

1938 - 63
బజాజ్ ఎలెక్ట్రికల్స్ లిమిటెడ్
45-47 వీర్ నారిమన్ రోడ్, బొంబాయి-1

heros'-BE-123 TL